RNI APTEL/2010/36743 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Vijayawada, Kadapa, Hyderabad,Guntur, Kurnool, Khammam, & Warangal



సంపుటి: 18 సంచిక: 200 | విజయవాడ, బుధవారం, 11 జూన్ 2025 | పేజీలు: 8 | వెల: 1.00

## ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా చూడాలి: జైశంకర్

ఉగ్రవాదం అనే దానిని ప్రపంచ సమస్యగానే చూడాలిగానీ.. అది ద్వైపాక్షిక అంశం కాదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. చరిత్రను పరిశీలిస్తే.. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉగ్రఘటనలకు పాక్‌తో సంబంధాలు బయటకొచ్చాయన్నారు. వారం రోజులపాటు ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా ఆయన




బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా ఆయనతో ఉన్నారు. దేశ పురోగతి, సుసంపన్నతను కాపాడేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను జైశంకర్ వారికి వివరించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన ఆపరేషన్ సిందూర్ పై ఆయన మాట్లాడుతూ 'నేరుగా విషయానికి వస్తే.. ఉగ్రవాదం నీది కాదు.. ఫలానా దేశానిది అని అనుకోవద్దు. మీడియా కూడా పక్షపాత ధోరణికి ఎప్పుడూ అతీతంగా ఉండలేదు. సాధారణంగా భారత్–పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షికంగా లేదా కశ్మీర్ అంశంగానే చూపుతుంది. వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు వేరే విధంగా ఉంటుంది. ఈ కార్యకలాపాలను కొన్ని సంస్థలు నిర్వహిస్తాయి. కానీ, దేశ విధానంగా పెట్టుకొని నిర్వహించేవి ఉన్నాయి. ఐరోపాలోని ప్రజలు దీనినే అర్థం చేసుకోవాలి. యూరప్‌లో కూడా ఉగ్రవాద ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా చూడరు. వారి పొరుగులోని ఏ దేశం ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేరు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని అనుకోను. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20–30 ఏళ్లుగా చూడండి.. చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాక్‌లోకి వచ్చి ఆగిపోతాయి" అని వ్యాఖ్యానించారు.అంతకుముందు జైశంకర్ ఫ్రాన్స్‌లో పర్యటించారు. అమెరికా టారిఫ్‌లపై విధించిన సస్పెన్షన్ గడువు ముగిసేలోపు తాము ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకొంటామని ఫ్రాన్స్‌కు చెందిన ఓ లా ఫిగారోకు వెల్లడించారు. ఏప్రిల్ 2వ తేదీన భారత్‌పై అమెరికా 26శాతం టారిఫ్‌లు విధించింది. ఆ తర్వాత దానిని జులై9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నాటికే ద్వైపాక్షిక చర్చలు తాము మొదలుపెట్టినట్లు వెల్లడించారు.

## అనంతపురం జిల్లా ఘటనపై చంద్రబాబు సీరియస్..

అమరావతి, జూన్ 10: ఆంధ్రప్రదేశ్‌లో ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న రెండు అత్యాచార ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.




ఈ సందర్భంగా ఓ యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులకు సంబంధించి విచారణ వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్షపడేలా చూడాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని, గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత బాలికపై రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ చిన్నారిపై అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం నాడు అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. అలాగే బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. చిన్నారికి పూర్తి భద్రత కల్పించామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు.

## సజ్జల మూర్ఖుడిలా మాట్లాడారు: వైఎస్ షర్మిల

%రాయచోటి: అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారు?"అని విమర్శించారు.



పార్టీలో కొందరి తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహా సముద్రమని.. అందులో మంచితోపాటు చెత్త కూడా ఉంటుందన్నారు. "పార్టీ అభివృద్ధి చెందుతుంటే కిందకి లాగేవాళ్లు ఉన్నారు. వారే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉంది. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. సొంతపార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు"అని హెచ్చరించారు.

## మీ చొరవ అభినందనీయం.. జాతీయ మహిళా కమిషన్‌పై నారా లోకేష్ ప్రశంస

అమరావతి: సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి మహిళలను ఉద్దేశించి జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. అమరావతి (ని వేశ్యల నగరంగా కృష్ణంరాజు అభివర్ణించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రహ జ్వాలలు రేకెత్తాయి. సాక్షి ఛానెల్‌పై, జర్నలిస్ట్ కృష్ణంరాజుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ (సుమోటోగా తీసుకుంది




'మహిళా కమిషన్ చొరవను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. అమరావతి మహిళలను ఉద్దేశిస్తూ కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై తక్షణమే స్పందించి చర్యలకు ఆదేశించిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహత్కర్‌కు అభినందనలు. అమరావతి మహిళా రైతులను వేశ్యలుగా అభివర్ణించడం సిగ్గుచేటు మాత్రమే కాదు.. నేరం కూడా. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సత్వరమే స్పందించి వేగంగా చర్య తీసుకోవడం ద్వారా అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదనే బలమైన సందేశం ఇచ్చింది. మేమంతా అమరావతి మహిళా రైతుల వెనుక ఉన్నాం. వారికి సత్వరమే న్యాయం జరగాలి' అని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## ఎస్.కోటలో 'యోగాంధ్ర'.. ఐదువేల మందితో యోగాసనాలు

విజయనగరం రూరల్: ఎస్.కోట మండలం చిన ఖండేపల్లి సత్య సాయి దివ్యామృతం ఆశ్రమం ఆవరణలో రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి శ్రామికులు సుమారు ఐదు వేల మంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జేసీ సేతు మాధవన్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణలు హాజరై యోగాసనాలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భారీగాలులకు కటౌట్ విరిగిపడడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. వర్షం కురవడంతో యోగాసనాల్లో పాల్గొన్న ఉద్యోగులు పూర్తిగా తడిసిపోయారు.



## కొమ్మినేని రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు..

%అమరావతి, జూన్ 10: రాజధాని అమరావతి మహిళలను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు.



ఇవాళ (మంగళవారం) ఆయన్ని మంగళగిరి కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. దీంతో కొమ్మినేనికి 14 రోజులపాటు కోర్టు రిమాండ్ విధించింది. ఇటీవల సాక్షి టీవీలో చర్చా కార్యక్రమంలో రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ జర్నలిస్ట్ కృష్ణంరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఖండించలేదు సరికదా.. తాను సైతం ఇటీవల ఆంగ్ల పత్రికల్లో వచ్చిన కథనాలు చదివానంటూ ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యవహారంపై రాజధాని అమరావతి మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. వారంతా ఆందోళన బాట పట్టారు. ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలంటూ సాక్షి యజమాన్యాన్ని నిలదీశారు. ఆ క్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని సాక్షి యూనిట్ల ఎదుట ఆందోళనకు దిగారు. అలాగే పలువురు పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కృష్ణంరాజు, కొమ్మినేనితోపాటు సాక్షి యాజమాన్యంపై కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా కొమ్మినేనిని సోమవారం అరెస్ట్ చేశారు. ఇక ఈ కేసుకు సంబంధించిన రిమాండ్ రిపోర్ట్ ఏబీఎన్ చేతికి వచ్చింది. ఇందులో సంచలన అంశాలు వెలుగులోకి వచ్చాయి.రిమాండ్ రిపోర్టులోని అంశాలు ఇవే..అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు ముందస్తు ప్రణాళిక ప్రకారం కావాలనే దురుద్దేశంతో చేశారని రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. దీని వెనుక ఉన్న కుట్రను ఛేదించాల్సిన అవసరం ఉందని రిమాండ్ రిపోర్ట్‌లో స్పష్టం చేశారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజుల రిమాండ్

%గుంటూరు: అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గుంటూరు సీఐడీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. మాజీ మంత్రి సోమిరెడ్డిపై అసభ్య పోస్టులపై మంగళగిరిలో కాకాణిపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీంతో పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో కాకాణిని సీఐడీ అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు.



# కొంపముంచుతున్న ట్రంప్ విధానాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొస్తున్న వలస విధానాలపై స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత నాలుగు రోజులుగా లాస్ ఏంజిల్స్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఆందోళనలు మరింత ఉద్ధృతమవుతోన్న నేపథ్యంలో మరిన్న బలగాలను పంపాలని ట్రంప్ ఆదేశించారు. సుమారు 700 మెరీన్లను తాత్కాలికంగా లాస్ ఏంజిల్స్‌లో మోహరించాలని ఆయన సూచించారు. అంతేకాదు, 'నిరసనకారులకు తగిన గుణపాఠం ఉంటుంది' అంటూ ఆయన హెచ్చరించారు.

డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో "మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్" నినాదంతో అగ్రరాజ్యానికి పూర్వ వైభవం తెస్తానని హామీ ఇచ్చారు. అయితే, ఆయన అధ్యక్షుడిగా రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, ముఖ్యంగా టారిఫ్ ఆంక్షలు, అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊహించని నష్టాలను కలిగిస్తున్నాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనాతో సహా అనేక దేశాలపై విధించిన భారీ సుంకాలు, కఠిన వీసా నిబంధనలు, ఇతర విధానాలు అమెరికా యొక్క పర్యాటక రంగం, ఉపాధి అవకాశాలు, వ్యాపార విస్తరణను దెబ్బతీస్తున్నాయిట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, చైనాతో సహా అనేక దేశాలపై భారీ సుంకాలను విధించారు. చైనా ఉత్పత్తులపై ఏకంగా 155% సుంకం విధించాలన్న నిర్ణయం ఆర్థిక ఉద్రిక్తతలను తీవ్రతరం చేసింది. ఈ సుంకాలు అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడతాయని ట్రంప్ భావించినప్పటికీ, ఫలితాలు ఊహించిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం, ఈ టారిఫ్ విధానాల వల్ల 2025లో అమెరికా పర్యాటక రంగంలో సుమారు 100 బిలియన్ డాలర్ల ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉంది. అదనంగా, ఈ ఆంక్షలు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీసి, స్థానిక ఉపాధి అవకాశాలను కూడా తగ్గిస్తున్నాయి.ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న మునుపటి కాలంలో, 2024లో అమెరికా సుమారు 7 కోట్ల మంది పర్యాటకులను ఆకర్షించి, 155 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ ఆదాయం హోటళ్లు, రిటైల్ దుకాణాలు, రవాణా, ఆహార?పానీయ రంగాలను సమృద్ధిగా ఉంచింది. అయితే, ట్రంప్ కొత్త టారిఫ్ విధానాలు, కఠిన వీసా నిబంధనల కారణంగా 2025లో పర్యాటకుల సంఖ్య 14% తగ్గినట్లు అంచనా వేయబడింది. కెనెడా నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా ఐదవ వంతుకు పడిపోయింది. దీని ఫలితంగా, పర్యాటక రంగంలో ఖర్చు సుమారు 9 బిలియన్ డాలర్లు తగ్గినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి, ఇది హోటళ్లు, రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ట్రంప్ యొక్క టారిఫ్ విధానాలు, ఆర్థిక అనిశ్చితి అమెరికాలో వ్యాపార విస్తరణను ప్రభావితం చేస్తున్నాయి. డెల్టా ఎయిర్‌లైన్స్, బెల్లూస్కూరా వంటి సంస్థలు తమ ఆర్థిక అంచనాలను సవరించుకుంటున్నాయి. బ్రిటన్‌కు చెందిన క్యారెక్టర్ గ్రూప్, మద్యం తయారీ దిగ్గజం డియాగో వంటి కంపెనీలు కెనెడా, మెక్సికోపై విధించిన సుంకాల కారణంగా తమ వ్యాపార ప్రణాళికలను మార్చుకుంటున్నాయి. డియాగో సంస్థ ఒక్కటే సుమారు 2 బిలియన్ డాలర్ల నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని అంచనా. అదనంగా, ఆపిల్ సీఈవో టిమ్ కుక్ ట్రంప్ హెచ్చరికలను ఖాతరు చేయకుండా, ఐఫోన్ తయారీని భారత్‌లో కొనసాగిస్తున్నారు. జాన్ డీర్ వంటి ట్రాక్టర్ తయారీ సంస్థలు కూడా తమ ఉత్పత్తి రంగాన్ని కెనెడాకు తరలించే ఆలోచనలో ఉన్నాయి. ఈ చర్యలు అమెరికాలో స్థానిక ఉపాధి అవకాశాలను తగ్గిస్తున్నాయి.ట్రంప్ విధానాలు భారతీయ సంతతి అమెరికన్లు, భారతీయ వలసదారులపై కూడా ప్రభావం చూపుతున్నాయి. భారత ఉత్పత్తులపై సుంకాల విషయంలో కొంత ఉపశమనం లభించినప్పటికీ, హెచ్1బీ వీసా నిబంధనల కఠినత, గ్రీన్ కార్డ్ ఉన్నవారిని బహిష్కరించే హెచ్చరికలు, స్వదేశానికి పంపే డబ్బుపై 5% సుంకం వంటి చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నిర్ణయాలు భారతీయ సంతతి వ్యాపారవేత్తలు, ఉద్యోగుల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. అయినప్పటికీ, భారత్‌లో ఐఫోన్ తయారీ వంటి చర్యలు భారత ఆర్థిక వ్యవస్థకు లాభదాయకంగా ఉన్నాయి."మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్" నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ విధానాలు, ముఖ్యంగా టారిఫ్ ఆంక్షలు, కఠిన వీసా నిబంధనలు అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నాయి. పర్యాటక రంగంలో ఆదాయ నష్టం, ఉపాధి అవకాశాల క్షీణత, కంపెనీల వెనక్కి తగ్గడం వంటి పరిణామాలు ట్రంప్ విధానాల పరిణామాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. భారతీయ సంతతిపై కూడా ఈ చర్యలు గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. భవిష్యత్తులో అమెరికా ఈ విధానాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలను కాపాడుకునే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.లాస్ ఏంజిల్స్ నగరంలోని వలసదారుల నిర్బంధ కేంద్రం వద్ద వందలాది మంది గుమికూడి ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'సిగ్గు! సిగ్గు! సిగ్గు' అంటూ ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. నిరసనలు అదుపుతప్పడంతో పోలీసులు ఫ్లాష్‌బాంబ్‌లు, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించి వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినాసరే ఆందోళనకారులు వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ ఆస్తులు, సిబ్బందిని రక్షించేందుకు సైన్యం తాత్కాలికంగా ఒక బెటాలియన్‌ను మోహరించనుంది. ఇప్పటివరకు ట్రంప్ ప్రభుత్వం ఇన్సరెక్షన్ యాక్ట్‌ను అమలు చేయలేదు. ఇది అమలయ్యే దశకు వెళ్లితే, పౌర చట్టాల అమలులో సైన్యం ప్రత్యక్షంగా పాల్గొంటుంది.కాలిఫోర్నియా ప్రభుత్వం ట్రంప్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ... నేషనల్ గార్డ్, మెరైన్స్ మోహరింపును నిలిపివేయాలని కోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. రాష్ట్ర అధికారం, ఫెడరల్ చట్టాలకు ఇది విరుద్ధమని రాష్ట్ర అధికారులు వాదిస్తున్నారు. గవర్నర్ గెవిన్ న్యూసమ్ మాట్లాడుతూ.. ఇప్పటికే పంపిన 2,000 మందికి తోడు మరో 2,000 నేషనల్ గార్డ్ దళాలను ట్రంప్ పంపించనున్నారని తెలిపారు. హాలీవుడ్ చిత్ర పరిశ్రమ కేంద్రమైన లాస్ ఏంజిల్స్ నగరం.. గతంలోనూ అనేక ఆందోళనలు, నిరసనలకు కేంద్రంగా నిలిచింది. 1968లో తూర్పు ప్రాంతంలో 15 వేల మంది విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఆందోళనలకు దిగారు. తమను చిన్న చూపు చూస్తున్నారని, శ్వేత జాతీయులకు ప్రాధాన్యత ఇస్తూ.. మెక్సికన్ అమెరికన్లకు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలతో విద్యార్థులు నిరసనకు దిగారు. పాఠ్యాంశాలను మార్చాలని, ద్విభాషా విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన షికాగో పౌర హక్కుల ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది.

# గన్ అదే తప్పు...మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

విజయవాడ, జూన్ 10



వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు– నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# తిరుమలకు భారీగా పెరిగిన రద్దీ

తిరుమల, జూన్ 10,



వేసవి సెలవులు ముగిసి మరో నాలుగురోజుల్లో పాఠశాలలు ప్రారంభంకానుండటంతో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమల కొండపై ఎటుచూసిన భక్త జన సందోహమే కన్పిస్తోంది. సెలవుదినాలు కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతోందని టీటీడీ అధికారులు వివరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు దర్శనానికి 6 గంటలు పడుతోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయిస్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కూడా రద్దీగా మారాయి. నిన్న స్వామివారిని 88వేల2వందల57 మంది భక్తులు దర్శించుకోగా 45వేల068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేణ శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈనెల 9 నుంచి 11వతేదీవరకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ఏటా జ్యేష్ఠమాసంలో మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహించనున్నారు. మొదటి రోజున శ్రీ మలయప్ప స్వామివారి బంగారు కవచాన్ని తొలగించి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నానం, తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండో రోజు ముత్యాల కవచంతో స్వామిని అలంకరిస్తారు. మూడోరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి తిరిగి బంగారు కవచాన్ని సమర్పిస్తారు. జ్యేష్ఠాభిషేకం సందర్భంగా తిరుమలకు భక్తుల రాక మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా వేస్తోంది.

# రాజకీయాల్లోకి జూనియర్...

విజయవాడ, జూన్ 10,

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# విదేశాల్లో నమోదైన రోడ్డు ప్రమాదం కేసు లేకుండా చేస్తానని 14 లక్షలకు టోకరా

పల్నాడుజూన్ 10,

గత ఏడాది జూన్ నెలలో ఫిలిప్పీన్స్ లో దుర్గికి చెందిన ప్రమీల కుమారుడు నవీన్ పై రోడ్డు ప్రమాదం కేసు నమోదయింది. కొడుకు నవీన్ కేసుని రాజీ చేస్తానంటూ తల్లి ప్రమీలకి గురజాలకి చెందిన వ్యక్తి పరిచయమయ్యాడు. నవీన్ ని కేసు నుండి బయటపడేయాలంటే మొత్తం 46 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పాడు. మొదటి విడతగా 14 లక్షలు తీసుకుని పరారైయాడు. దాంతో తల్లి ప్రమీల తనకు న్యాయం చేయాలని ఆడిషనల్ ఎస్పి సంతోష్ కి ఫిర్యాదు చేసింది.

# అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడిన కారు ఎంపీడీవో కి తీవ్ర గాయాలు

కరీంనగర్ జూన్ 10

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండనపల్లె స్టేజి సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది నిర్మల్ నుండి విధుల్లో హాజరయ్యేందుకు భూపాలపల్లి కి వెళ్తున్న ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ కొండన్నపల్లె స్టేజి సమీపం లో అదుపుతప్పి చెట్టు నుడి కొట్టి కారు బోల్తా పడింది అందులో ఉన్న ఎంపీడీవో కి కుడి చేయి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి స్థానికుల సహాయంతో కారు నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు నిద్రమత్తులో ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఇంకా ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యోగాతో వ్యాధులు దూరం

శ్రీకాకుళం జూన్ 10

యోగాసనాలతో వ్యాధులు దూరమవుతాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4 చారిత్రాత్మక ప్రదేశాలులో జరుప తలపెట్టిన యోగా కార్యక్రమాలలో ఒకటవది డచ్ బంగ్లా వద్ద మే 27న జరుగగా, రెండవది శాలిహుండం బౌద్ధ క్షేత్రం వద్ద జూన్ 7న, మూడవది కళింగపట్నం బీచ్ వద్ద ఏర్పాటు చేసిన యోగాంధ్రను ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... యోగాసనాలను దిన చర్యలో ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగా వలన మనసు ప్రశాంతంగా, నెమ్మదిగా ఉంటుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. నిరంతరం ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దోహదం చేస్తుందన్నారు. అందరూ యోగాంధ్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా నుండి 21 జరుగబోవు ప్రపంచ యోగా దినోత్సవానికి జిల్లా నుండి 80 వేల మందితో విశాఖపట్నంలో పాల్గొంటున్నామని, ప్రధాన మంత్రి పాల్గోనున్న కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. ఈ నెల 14వ తేదీన 2 వేల మందితో ఆర్ట్స్ కళాశాల మైదానం లో యోగాంధ్రా జరుగుతుందని అన్నారు.

# దూమారం లేపుతున్న ఎమ్మెల్యే ముడుపుల వీడియో

నల్గొండ జూన్ 10

ప్రజాసేవ చేయడానికి ఎన్నికైన ఓ ఎమ్మెల్యే.. ముడుపుల వసూళ్ల కోసం సొంటింట్లోనే వైన్స్ సిండికేట్ దుకాణాల దారులతో సమావేశం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "కోట్ల రూపాయలు పెట్టి ఎన్నికల్లో గెలిచాం.. ఆ ఖర్చులన్నీ ఎక్కడినుంచి వస్తాయి..? ఎవరేం చేసినా నాకు రావాల్సిన డబ్బులు రావాల్సిందే. వైన్స్ సిండికేట్ నుంచి ముడుపులకు సదరు ఎమ్మెల్యే డిమాండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ సిండికేట్లలో ఒకరు వీడియో అంతా రికార్డు చేశారు. దాంట్లో సదరు ఎమ్మెల్యే ముఖం కనిపించినప్పటికీ.. ఆయన మాటలు స్పష్టంగా వినిపించాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "ఈరోజు, రేపు ఎవరి సొక్కనీ, సుద్ద పూస.. తనకు మర్యాద ఇవ్వకుంటే ఎదుటి వారికి బే అవుతుందని ఏకంగా వార్నింగ్ ఇచ్చాడు సదరు ఎమ్మెల్యే. ఎదుటివాడు నాకు ఫోన్ చేసి మాట్లాడే దమ్ము ఉండాలి కదా అంటూ చెప్పుకొచ్చాడు. కోట్ల రూపాయలు పెట్టి గెలిచాం. బండి డీజిల్ ఖర్చులకే లక్షల రూపాయలు అవుతుంది.. అని వైన్స్ షాప్ సిండికేట్ వ్యాపారస్తులతో స్పష్టం చేశారు సదరు ఎమ్మెల్యే.

వైన్స్ సిండికేట్లతో బేరసారాలకు దిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే వీడియో గుట్టు రట్టు చేసి.. సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తుంది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ..

# వైకాపా మహిళల నిరసన

తిరుపతి జూన్ 10,

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైకాపా మహిళా విభాగం నిరసన తెలియచేసింది. మంగళవారం నాడు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం వద్ద ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద నిరసనకు దిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా. మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు హత్యలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ మహిళలు తమ నిరసనను అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి తమ గోడును తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రోజున మాట్లాడుతూ మహిళలను అన్ని విధాల ఆదుకుంటానని చెప్పి ప్రస్తుతం పట్టించుకోపోవటము ఎంతవరకు సమంజసనీ అంటూ ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందా అంటూ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మహిళలకు తగు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ మహిళా నాయకులు మరియు కార్యకర్తలు సామాన్య మహిళలు పాల్గొన్నారు.

# బాలయ్య జన్మదినం తిరుమలలో కొబ్బరికాయలు కొట్టిన అభిమాని

తిరుమల జూన్ 10,

మంగళవారం నందమూరి బాలకృష్ణ 67వ పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారి అఖిలాండం వద్ద తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

# తగ్గేదెలా అంటున్న రెడ్డమ్మలు

కర్నూలు, జూన్ 10,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో చెబుతున్న మాటలను కూడా ఎమ్మెల్యేలు లెక్క పెట్టడం లేదు. ఎమ్మెల్యేలు పనితీరును మెరుగుపర్చుకోకపోతే వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారని ఆయన చేసిన హెచ్చరికలు మామూలుగా చేసినవి కావు. ఆయన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితం నేర్పిన పాఠాలను అనుసరించి ఆయన ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారు. కానీ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం అస్సలు మాట వినడం లేదు. తామే అన్నింటికీ అతీతులమని వారు నమ్ముతున్నారు. ముఖ్యంగా మహిళ ఎమ్మెల్యేలు కూడా అత్యధిక మంది ఎక్కువగా తమ తమ నియోజకవర్గాల్లో ఇటువంటి విమర్శలను ఎదుర్కొంటున్నారు.. అన్నీ మారుతాయి కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలే... 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో దాదాపు ఎనభై ఎనిమిది మంది కొత్తవారు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరిలో అత్యధిక మంది అతి చేస్తున్నారని చంద్రబాబుకు నివేదికలు అందుతున్నాయి. అందులోనూ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు నియోజకవర్గంలో చీమ చిటుక్కుమన్నా తమకు తెలియాల్సిందేనని అంటున్నారు. తాము చెప్పిన వారికి, సూచించిన వారికి మాత్రమే పదవులు, కాంట్రాక్టులు ఇవ్వాలంటూ అధికారులపై చిర్రుబుర్రులాడుతున్నారు. అంతటితో ఆగకుండా తమకు అడ్డం వచ్చిన వారిని అవసరమైతే పార్టీ పదవుల నుంచి తప్పించడానికి కూడా సిద్ధమవుతున్నారు. ప్రత్యర్థి పార్టీలు, తమకు గత ఎన్నికల్లో వ్యతిరేకంగా చేసిన వారిని కూడా మంచి చేసుకుని తర్వాత ఎన్నికలకు సిద్ధమవ్వాల్సిన వీరు సొంత పార్టీ నేతలను దూరం చేసుకుంటున్నారు. నా నియోజకవర్గం.. నా ఇష్టం అంటూ చెలరేగిపోతున్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిపై కూడా ఇలాంటి నివేదికలే అందాయి. క్యాడర్ ను పట్టించుకోకపోవడం, అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలని హుకుం జారీ చేయడం, పార్టీ నేతలను కూడా లెక్క చేయకపోవడం వంటివి కడప రెడ్డమ్మపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంగా ఉన్నారు. మరోసారి కడప టిక్కెట్ మాధవి రెడ్డికి ఇస్తే తాము పరోక్షంగా అయినా ఓడిస్తామని తెలుగుదేశం పార్టీ నేతలే శపథాలు చేస్తున్నారంటే ఏ స్థాయిలో మాధవి రెడ్డి వ్యవహారశైలి ఉందో అర్థం చేసుకోవచ్చు. కడప నగర టీడీపీ అధ్యక్షుడు శివకొండారెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని ఆమె చేరదీయడం కూడా విమర్శలకు దారి తీసింది. మాధవి రెడ్డి మాటలు, తీరు సొంత పార్టీ నేతలనే ఇబ్బంది పెడుతున్నాయి. మహానాడు సక్సెస్ వెనక తామున్నామన్న ధీమాతో మాధవి రెడ్డి మరింతగా రెచ్చిపోతున్నారని టీడీపీ నేతలే చెబుతున్నారు. చంద్రబాబు దృష్టిలో మాధవి రెడ్డి పడ్డారని, ఏపీలో కేబినెట్ విస్తరణ జరిగితే మధవి రెడ్డికి బెర్త్ ఖాయమని ఆమె అనుచరులు ప్రచారం చేస్తున్నారు. ఇక ఆళ్లగడ్డలో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన భూమా అఖిలప్రియ కూడా నిత్యం వివాదాల్లో చిక్కుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో ఏకగ్రీవంగా గెలిచిన అఖిల ప్రియ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2024లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తాను చెప్పినట్లే నడుచుకోవాలని ఆమె ఆదేశాలు జారీ చేయడంతో పాటు తాను సూచించిన వారికే పదవులు ఇవ్వాలంటున్నారు. హైకమాండ్ వద్ద పైరవీలు చేసుకుని పదవులు తెచ్చుకున్న వారిని ఆళ్లగడ్డ లో కాలు మోపనివ్వబోనీయమని కూడా అఖిలప్రియ చేసిన హెచ్చరికలు పార్టీనే ఇబ్బందులు పెడుతున్నాయి. మరొక వైపు ఆళ్లగడ్డలో చికెన్ దుకాణాల నుంచి ఆమె అనుచరులు అక్రమంగా వసూళ్లకు దిగడం కూడా విమర్శలకు తావిస్తుంది. ఇక అఖిలప్రియకు సొంత బంధువులందరూ దూరం కావడంతో పాటు పార్టీ నేతలను కూడా డోన్ట్ కేర్ గా వ్యవహరిస్తుండటంతో ఇప్పుడు అఖిలప్రియకు క్యాడర్ నుంచి కూడా కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

## పేటపన్నేగండ్ల వీఆర్వో సస్పెండ్

పల్నాడు జూన్ 10,

కారంపూడి మండలం పేటసన్నే గండ్ల వీఆర్వో వెంకటేశ్వర్లు పై సస్పెండ్ వేటు పడింది. ప్రభుత్వ భూములు తన కుటుంబ సభ్యుల పేరు మీద ఎక్కించుకున్నారని వీఆర్వో పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లుని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## బోనాల ఉత్సవాలపై సమీక్షా సమావేశం

హైదరాబాద్ జూన్ 10,

హైదరాబాద్ లో ఆషాడం లో జరిగే బోనాల ఉత్సవాలపై అధికారుల సమీక్ష జరిగింది. తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆషాఢ జాతర బోనాల ఉత్సవాలు 2025 జరగనున్నాయి. ఈ అధికారుల సమన్వయ సమావేశానికి హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డిజిపి జితెందర్, సిపిసివి ఆనంద్, మంత్రి కొండా సురేఖ, , ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ఎండోన్మెంట్, మూడు కమిషనరెట్ల సీపీ లు, డీసీపీ లు, పోలీస్ , ఎండోన్మెంట్ అన్ని విభాగాల అధికారులు హజరయ్యారు. ఈ ఈ నెల 26 నుంచి నెల రోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ బోనాలు ప్రారంభం మొదటి పూజ జూన్ 26, జూలై ఒకటో తేదీ బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, సికింద్రాబాద్ బోనాలు... (లష్కర్ బోనాలు) జూలై 13 వ తేదీ బోనాలు, జూలై 14 వ తేదీ రంగంవుంటాయి. చ ఓల్డ్ సిటీ లాల్ దర్వాజ్ బోనాలు జూలై 20 వ తేదీ బోనాలు, జూలై 21 రంగం జరుగుతాయి. బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

## తిరుపతిలో శ్రీ ఆదివారాహి దేవాలయం కూల్చివేత

తిరుపతి.

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు లో స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతం పక్కన వెలసి ఉన్న శ్రీఆదివారాహి అమ్మవారి ఆలయాన్ని దుండగులు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసారు. మంగళవారం ఉదయం 40 మంది పైచిలుకు దుండగులు ఆలయం వద్ద చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేశారు. అక్కడే ఉన్న మహిళలపై దాడి చేసి గాయపరిచారు. ఈ దృశ్యాలని అక్కడి సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయను కోతవేటు దూరంలో ఉన్న శ్రీ ఆది వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేయడంపై వెంటనే పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని మహా రుద్ర వారాహి స్వామి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## తెల్లావారకముందే ? మందు షాపులు తెరిచారు..

అన్నమయ్య జూన్ 10,

అన్నమయ్య జిల్లా రాజంపేట లో తెల్లవారుజాము నుంచే విచ్చల విడిగా మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతిరోజూ తెల్లవారుజామున టీ దుకాణాలతో పాటు అమ్మకాలు మొదలవుతున్నాయి. కొత్తబస్టాండ్ సమీపంలోని రఘు వైన్స్ లో మంగళ వారం తెల్లవారుజామున మద్యం షాప్ మూసి ఉన్నప్పటికి,పక్కనే ఉన్న పర్మిట్ రూముల్లో గోతాల్లో పెట్టి మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా నిర్వహిస్తు న్నారు. మద్యపాన ప్రియులు అక్కడే కొని అక్కడే కూర్చొని తాగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలపై విమర్శలు వస్తున్నా ఎక్సైజ్ శాఖ పట్టించుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి....

## శ్రీవారి సేవలో సినీ, రాజకీయ ప్రముఖులు

తిరుమల జూన్ 10,

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రముఖ సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మీడియాతో నాగవంశీ మాట్లాడుతూ? శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని అన్నారు. సోమవారం కొత్త సినిమా ప్రాజెక్ట్ లు ప్రారంభం అయ్యాయని అన్నారు. జూలై లో విజయ్ దేవరకొండతో నిర్మించిన కింగ్ డం సినిమా విడుదల కానుందని? ప్రేక్షకులు కింగ్ డం సినిమాను ఆదరించేల శ్రీవారు ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## శ్రీవారి సేవలో రాజకీయ ప్రముఖులు

తిరుమల జూన్ 10, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్, ఏపీ లేజిస్టేటివ్ అసెంబ్లీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శభాష్ మాధవీలత...

ఒంగోలు, జూన్ 10,

కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం. అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది. ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం. నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది. ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, ఏఔజ నుంచి ః.ఎఇఞ్ట్ర, ఔమి వరంగల్ నుంచి ఓ.ఎఇఞ్ట్ర (గోల్డ్ మెడల్), ఎమ మద్రాస్ నుంచి ఖఫ్ట్ర.ఆ (2000) పూర్తి చేశారు. 2003 నుంచి ఎమోఇలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ ాఇంఓలో చోటు దక్కించుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎమోఇలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు. అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి లోకేష్

### పల్లా కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాఖపట్నం: జూన్ 10,

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. గత శనివారం ఆయన స్వర్గస్థులయ్యారు. నేడు ఉదయం విశాఖ సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్.. అక్కడ పల్లా సింహాచలం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పల్లా సింహాచలం గారు మంచికి మారుపేరుగా నిలిచారని, విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను మంత్రి గుర్తుచేసుకున్నారు. పల్లా శ్రీనివాసరావు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పల్లా సింహాచలం గారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీ భరత్, హోంమంత్రి వంగలపూడి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు పాటు ఉత్తరాంధ్ర ప్రాంత ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఏకతాటిపైకి హిందీ భాష తీసుకొస్తుంది గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్ జూన్ 10,

హైదరాబాద్ నాంపల్లి లో హిందీ ప్రచార్ సభ హైదరాబాద్ 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు.

గవర్నర్ మాట్లాడుతూ భారత దేశం విభిన్న భాషలు, సాంస్కృతిక, సంప్రదాయాలకు నిలయం. వీటీనన్నింటిని హిందీ భాష ముందుకు తీసుకెళ్తుంది. దేశాన్ని ఐక్యం చేసేందుకు , భారతీయ వారసత్వాన్ని కాపాడేందుకు హిందీ దోహదపడుతుంది. దేశంలో అత్యధికంగా హిందీ భాషనే మాట్లాడుతారు. దేశాన్ని ఏకతాటిపైకి హిందీ భాష తీసుకొస్తుంది. హిందీ తో పాటు ప్రాచీనమైన భాషలను గౌరవించాలి. ఒకప్పుడు హిందీ ను ప్రజలకు చేరవేయడం కష్టంగా ఉండేది.. కానీ సామాజిక మాధ్యమాల ద్వారా అది సులభతరం అయింది. మేఘాలయ , త్రిపుర , నాగాలాండ్ , సిక్కిం వంటి ఈశాన్య రాష్ట్రాల్లో కూడా హిందీ బాగా మాట్లాడుతున్నారు. ఆదివాసుల కూడా హిందీ మాట్లాడుతున్నారు. 90 ఏళ్లుగా హిందీ ప్రచార సభ , హిందీ భాష అభివృద్ధి కోసం చేసిన సేవలు అభినందనీయం. ఎంతో కష్టపడి హిందీని ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,

రామగుండం జూన్ 10,

యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గోదావరిఖనిలోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు

మైలవరంచంద్రాల గ్రామంలో 2017 -18 సంవత్సరంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందలేదని స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు బాధితులు.రోడ్డు నిర్మాణం జరిగి



8 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన మాకు న్యాయం జరగడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని అనేకమార్లు రోడ్డెక్కిన వినతి పత్రాలు మీద వినతి పత్రాలు సమర్పించిన... ప్రయోజనం మాత్రం శూన్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కలుగజేసుకొని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని బాధితుల డిమాండ్ చేస్తున్నారు. బాధితులకు మద్దతుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చాట్ల సుధాకర్.. పగడాల ఆంజనేయులు (సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు) మరియు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో మంత్రి నారా లోకేష్ 65వ రోజు ప్రజాదర్బార్

విశాఖపట్నం: జూన్ 10, (

కూటమి ప్రభుత్వంలో ప్రజాసమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఉత్తరాంధ్రలో తన రెండో రోజు పర్యటనలో విశాఖ పార్టీ కార్యాలయంలో 65వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్యుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలుసుకుని వారి సమస్యలు విన్నారు. ఆయా వినతులపై అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

అనాథలా వదిలేశారు, ఆదుకోండి!

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు నెలవారీ జీతం చెల్లించడంతో పాటు ఇంటర్ జోనల్ బదిలీలకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల తన భర్త మరణించారని, ఉన్న ముగ్గురు పిల్లలు తనను అనాథలా వదిలేశారని, వృద్ధాప్య పెన్షన్ అందించి ఆదుకోవాలని విశాఖకు చెందిన అవ్వా కాంతం విన్నవించారు. రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో తన భర్త మరణించారని, తమ కుటుంబానికి చెందవలసిన ఆస్తిని అత్త, మామ, మరిది అన్యాయంగా కాజేశారని విశాఖకు చెందిన రెడ్లదిన్నె శ్రావణి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆదరణ లేక ఇద్దరు చిన్నపిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు 2020లో విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు వైసీపీకి చెందిన కేకే రాజు సదరు పర్యటనను అడ్డుకుని నానా బీభత్సం సృష్టించారని, పోలీసులు తూతుమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విశాఖ తాటిచెట్లపాలెంకు చెందిన కే.గోపాల్ రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి గతంలో కేటాయించిన రెండున్నర ఎకరాల స్థలంలోనే శాశ్వత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆనందపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వలాభం కోసం సదరు స్థలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి కొందరు యత్నిస్తున్నారని, దీనివల్ల విద్యార్థులు నష్టపోతారని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో తమకు పసుపు-కుంకుమ కింద ఇచ్చిన 1.09 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఈ భూమి తమకు వంశపారపర్యంగా వచ్చిందని, అయితే 2022లో జరిగిన రీసర్వేలో ఎఫ్ఎమ్ బీలో సదరు భూమి సబ్ డివిజన్ ను తప్పుగా నమోదు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని విశాఖ శాతవాహన నగర్ కు చెందిన వై.వసంత లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వేలో జరిగిన తప్పులను సరిదిద్ది సదరు భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ లంకలపాలెంలోని కోనేరు అభివృద్ధి పనుల్లో రూ.1.20 కోట్ల నిధుల గోల్ మాల్ జరిగిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

జోరువానలోనూ ఆగని ప్రజాదర్బార్

విశాఖ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ జోరువానలోనూ కొనసాగింది. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి పలు సమస్యలపై వినతులు ఇచ్చేందుకు ఉదయం విశాఖ పార్టీ కార్యాలయానికి ప్రజలు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. ఈ సమయంలో భారీ వర్షం కురిసింది. జోరువానలోనూ ప్రజాదర్బార్ ను కొనసాగించిన మంత్రి.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చివరి వ్యక్తి వరకు కలిసి అందరితో ఫోటోలు దిగారు. ప్రజాసమస్యల పరిష్కారంపై మంత్రి లోకేష్ చిత్తశుద్ధి పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట.

రామగుండం : జూన్ 10, (

పాలకుర్తి మండలంలోని ఈసాలతకల్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి, మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ?

"డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు.

అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ?

"అంబేద్కర్ గారి విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి మరియు యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసాలతకల్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రాణం తీస్తున్న ఈత సరదా...

రాజమండ్రి, జూన్ 10,

ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది. అడుతూపాడుతూ వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నిన్నటికి నిన్న గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో? రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి. విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు? ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది. ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం. మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళ్లు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరాదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు. ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

# కలకలం రేపుతున్న ఉత్తరాంధ్ర సర్వే

విశాఖపట్టణం, జూన్ 10,

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఈనెల 12 నాటికి ఏడాది పాలన పూర్తి కానుంది. గత ఏడాది అదే రోజు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలనా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఏడాది కాలంలో ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. ఈ నెలలో కీలకమైన రెండు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధపడింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే వారి విషయంలో ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. కానీ ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం వ్యతిరేకత పెరుగుతోంది. ఈ విషయాన్ని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. కూటమి ఎమ్మెల్యేలపై క్రమేపి వ్యతిరేకత పెరుగుతోందని హెచ్చరిస్తున్నాయి. వైసిపి హయాంలో కూటమికి అనుకూలంగా ఫలితాలు ఇచ్చిన రైజ్ సర్వే సంస్థ.. ఇప్పుడు కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సర్వే వివరాలు వెల్లడించడం విశేషం. సదరు సర్వే ప్రతినిధి ప్రవీణ్ పుల్లట ప్రాంతాలవారీగా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు ఇస్తున్నారు. తాజాగా ఉత్తరాంధ్రకు సంబంధించి సర్వే వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, ఉమ్మడి విజయనగరంలో 9, ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో 34 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి కూటమి 32 చోట్ల విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల మాత్రమే గెలుపొందింది. శ్రీకాకుళం తో పాటు విజయనగరంలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. పార్లమెంట్ స్థానాలను సైతం టిడిపి కూటమి గెలుచుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అరకు పార్లమెంటు స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ఇప్పుడు ఉత్తరాంధ్రలో టిడిపి కూటమి ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఒక రకమైన అసంతృప్తి నెలకొని ఉందని రైజ్ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. సగానికి పైగా ఎమ్మెల్యేలు వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ పుల్లట సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. దీంతో ఇది టిడిపి కూటమికి మింగుడు పడని అంశంగా మారింది. 32 మంది టిడిపి కూటమి ఎమ్మెల్యేలు 17 మంది పై అసంతృప్తి ఉందని తాజాగా ఈ సర్వే వెల్లడించింది. అయితే ఓ 9 మంది ఎమ్మెల్యేలపై మాత్రం తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఏడాది పాలన సందర్భంగా ప్రవీణ్ పుల్లట ఈ సర్వే ఫలితాలను వెల్లడించారు. నాలుగు ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న మొత్తం ఎమ్మెల్యేల జాబితా మీకోసం అంటూ ఆయన హింట్ ఇచ్చారు. త్వరలో మిగిలిన మూడు ప్రాంతాల లెక్కలను విడుదల చేసేందుకు తమ రైజ్ సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీంతో టీడీపీ కూటమి శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. గతంలో ఇదే సంస్థ కూటమికి అనుకూల ఫలితాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఇటీవల వరుసగా వస్తున్న సర్వేలు చూస్తే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వుంటోంది. కానీ అదే సమయంలో ప్రభుత్వంపై కొంత సానుకూలత కనిపిస్తోంది. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చక్కగా పనిచేస్తున్నారని సర్వేల్లో తేలుతోంది. అయితే ప్రభుత్వ నిఘా వర్గాలు, అంతర్గత సర్వేలతోనే సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలకు గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. పనితీరు మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు గట్టిగానే మాట్లాడారు. మొత్తానికైతే ఈ సర్వే ఫలితాలు కూటమికి మింగుడు పడడం లేదు

# లోకేష్ కు త్వరలో ప్రమోషన్..
# హింట్ ఇచ్చిన చంద్రబాబు

విజయవాడ, జూన్ 10, (



నారా లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? లేకుంటే ఏకంగా జాతీయ అధ్యక్ష పదవి ఇస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో అదే చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు జిల్లాల నుంచి తీర్మానాలు చేసి పంపాయి. మహానాడు వేదికగా ప్రకటనే తరువాయి అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి. అయితే ఇప్పుడు లోకేష్ భవిష్యత్తుపై ఆయన తండ్రి, సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నర్మగర్భంగా మాట్లాడారు. చంద్రబాబు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. పార్టీలో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నిస్తారు. పార్టీలో ఎటువంటి వ్యతిరేకత రాకుండా చూసుకుంటారు. లోకేష్ విషయంలో కూడా చంద్రబాబు ఆలోచన అదే. లోకేష్ విషయంలో పార్టీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు ఉండేవి. ఆయన నాయకత్వం పై అప నమ్మకం ఎక్కువగా ఉండేది. కానీ వాటన్నింటినీ అధిగమించి తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. అయితే ఆ పరిస్థితిని అనుకూలంగా మార్చింది మాత్రం చంద్రబాబు. తండ్రి నుంచి సహనం, మంచి లక్షణాలను అలవరచుకున్నారు నారా లోకేష్. మరోవైపు పార్టీ శ్రేణుల అభిమానాన్ని కూడా చూరగొంటున్నారు. పార్టీలో పదవితో సంబంధం లేకుండా.. టిడిపిని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు నారా లోకేష్. మహానాడుల లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి విపరీతంగా వినిపించింది. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు అని ఎక్కువమంది సీనియర్లు కూడా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. పార్టీలో విస్తృత చర్చ జరగాలని.. అందరి ఆమోదంతోనే లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నది చంద్రబాబు అభిప్రాయం. అందుకే మహానాడు వేదికగా ఆ ప్రకటనకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కుటుంబం నుంచి కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవు. లోకేష్ కు పోటీ కూడా లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ టీం తయారవుతోంది. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన యువ నేతలు లోకేష్ చుట్టూ ఇప్పుడు ఉన్నారు. అందుకే పార్టీ పగ్గాలు ముందుగా అప్పగించాలన్న డిమాండ్ వచ్చింది. అయితే పార్టీ శ్రేణులతో పాటు ప్రజల్లో బలమైన చర్చ నడిచింది. ఈ విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కౌట్ అయినట్లు తెలుస్తోంది.

ఓ ఇంటర్వ్యూలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి అని ప్రశ్న రాగా చంద్రబాబు తనదైన రీతిలో స్పందించారు. అందుకు చాలా సమయం ఉందని మాట్లాడారు. నాయకుడిగా తన ముద్ర చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పని చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలరని కూడా అభిప్రాయపడ్డారు. పార్టీలో లోకేష్ పాత్రను గుర్తు చేసేలా చంద్రబాబు వ్యాఖ్యానాలు సాగాయి. ఈ విషయంలో నేరుగా స్పష్టత ఇవ్వకపోయినా.. కష్టపడి పని చేయడం ద్వారా భవిష్యత్తులో లోకేష్ అందరి ఆమోదంతో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటాడని మాత్రం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆ దిశగా సంకేతాలు ఇచ్చారు.

# ఇందిరా పాడి రైతు పథకం

ఖమ్మం, జూన్ 10, (

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచితంగా బస్సు పథకం అమలు చేసిన దగ్గర నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పంపిణీ, అలాగే రైతులకు రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటివరకు పలు విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టింది. రైతు భరోసా పథకంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ ఆదుకుంటుంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద లబ్ధి పొందుతున్న వారికి త్వరలో 4 ఎకరాలు అంతకంటే ఎక్కువ భూమి కలిగి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బు జమ చేయబోతున్నట్లు క్లారిటీ ఇచ్చింది. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో ఉన్న పాడి రైతులకు కూడా ఒక మంచి గుడ్ న్యూస్ తెలిపింది. పాడి రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా ఇందిరా డైరీ పథకం అమలు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొన్ని కీలక విషయాలు తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరా డైరీ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రెండు గేదెలు ఫ్రీగా ఇస్తున్నట్లు మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాడి రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరా డైరీ పథకం కింద రాష్ట్రంలో ఉన్న ప్రతి లబ్ధిదారుడికి కూడా రెండు గేదెలు ఫ్రీగా లభిస్తాయి అని తెలిపారు. వివిధ శాఖల అధికారులతో దీనికి సంబంధించి మంత్రి సమీక్ష నిర్వహించారు. పథకం అమలు చేయడంపై అధికారులతో చర్చించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరా డైరీ పథకానికి ఎటువంటి నగదు చెల్లించకుండానే వారికి ఫ్రీగా రెండు గేదలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి క్లారిటీ ఇచ్చారు. ఈ పథకానికి సంబంధించిన కొన్ని విధి విధానాలను కూడా ఆయన ప్రస్తావించారు. అలాగే ఇందిరా డైరీ పథకం వర్తించాలి అంటే వాళ్లకు భూమి ఉండాల్సిన నిబంధన కూడా లేదని స్పష్టంగా తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో గేదలు లేని వారికి ముఖ్యంగా ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

# ఏశాఖ ఇచ్చినా సమర్ధవంతంగా పని చేస్తా మంత్రి అడ్లూరి లక్ష్మణ్

సిద్దిపేట జూన్ 10, (

హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తూన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి సిద్దిపేట పొన్నాల వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ శాఖ ఇచ్చిన సమర్ధవంతంగా పనిచేస్తా. అందరి ఆశీర్వాదంతో సామాన్యుడైన నాకు మంత్రి పదవి లభించింది. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల ప్రజలకు సోషల్ జస్టిస్ గా మంత్రి వర్గ విస్తరణ జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ సీఎం చేయని విధంగా అన్ని వర్గాల ను సమన్యాయం చేసేలా మంత్రి వర్గ విస్తరణ చేశారని అన్నారు. వేమము చెప్పిందే చేస్తాం అదే కాంగ్రెస్ పార్టీ నినాదమన్నారు.

# రేషన్ బియ్యం కోసం బారులు తీరుతున్న లబ్దీదారులు

సిద్దిపేటజూన్ 10, (

హుస్నాబాద్ మండలం గాంధీనగర్లో రేషన్ బియ్యం కోసం లబ్దిదారులు బారులు తీరుతున్నారు. ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తోంది. ఒక్కొక్కరు మూడు సార్లు వేలిముద్ర చేయాల్సి రావడంతో గంటల తరబడి పడిగాపులు పడాల్సివస్తోంది. తెల్లవారుజామున నుండే లబ్దిదారులు బ్యాగులు రేషన్ కార్డులు లైన్లో పెడుతున్నారు.

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు.. ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు

ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ: ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు.

# బస్సును అడ్డుకున్న ఏనుగులు.

చిత్తూరు జూన్ 10,

పులిచెర్ల మండలం కల్లూరు పరిసర ప్రాంతాల్లో ఏనుగుల గుంపు హల్చల్ చేసింది. మూడు రోజుల నుంచి ఏనుగుల గుంపు తిష్టవేసింది. మామిడి చెట్లను ధ్వంసం చేసింది. మంగళవారం ఈరోజు వేకువ జామున కల్లూరు వద్ద బస్సును ఏనుగుల గుంపు అడ్డుకుంది. ఈ నేపధ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లోకి వెళ్లవద్దని సూచించారు.

# 2027 నాటికి తెలంగాణలో రెండు విమానశ్రయాలు

అదిలాబాద్ జూన్ 10, (

తెలంగాణలో వైమానిక రంగం అభివృద్ధి చెందనుంది. వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లో రెండు విమానాశ్రయాలు 2027 నాటికి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది చివరిలో టెండర్లు ఆహ్వానించనున్నారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం అనుమతి లభించింది. ఆదిలాబాద్‌లో పౌర విమానాశ్రయానికి వాయుసేన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రెండు విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నాయి. దీనితో ఆర్థికాభివృద్ధి, పర్యాటకరంగం అభివృద్ధి చెందుతాయి. తెలంగాణ రాష్ట్రం వైమానిక రంగంలో సరికొత్త శకానికి నాంది పలుకుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు.. వరంగల్ శివారులోని మామునూరు, ఆదిలాబాద్ శివారులోని శాంతినగర్‌లో రెండు కీలక విమానాశ్రయాలు 2027 చివరికల్లా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ మహత్తర ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన టెండర్లను ఈ ఏడాది చివరిలో ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం శంషాబాద్ విమానాశ్రయం మాత్రమే అందుబాటులో ఉన్న నేపథ్యంలో.. ఈ రెండు కొత్త ఎయిర్‌పోర్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, వాణిజ్య కార్యకలాపాలకు, పర్యాటక రంగానికి గణనీయమైన ఊపునివ్వనున్నాయి.వరంగల్‌లోని మామునూరు ప్రాంతానికి ఒక సుదీర్ఘ వైమానిక చరిత్ర ఉంది. నిజాం కాలంలో.. 1930లోనే నిర్మించబడిన ఈ విమానాశ్రయం 1981 వరకు సేవలందించింది. దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం, మామునూరు ఎయిర్‌పోర్టు విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమైంది. 2023 జూలై 31న రాష్ట్ర మంత్రివర్గం ఈ కొత్త ఎయిర్‌పోర్టుకు అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దీనిని బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కూడా పచ్చజెండా ఊపింది. విమానాశ్రయం పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, విస్తరణకు అవసరమైన అదనపు 253 ఎకరాల భూసేకరణకు తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్లను కేటాయించి, పనులను వేగవంతం చేస్తోంది.విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక మరియు డిజైన్లను సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల శాఖ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (కి లేఖ రాసింది. ఉడాన్ పథకం కింద ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించడం, దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణతో పాటు, దక్షిణ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి.ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు కల కూడా చాలా కాలంగా ఉంది. స్వాతంత్ర్యానికి ముందే, 1930లో, నిజాం కాలంలోనే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం అవసరమని స్థానికులు దీర్ఘకాలంగా కోరుతున్నారు. వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదిలాబాద్‌లో పౌర విమానాశ్రయానికి అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు భారత వాయుసేన (ఎంఈ) నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించిందని ఇటీవల రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట జూన్ 10,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడైన కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడు కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏఓ యాదమ్మ, సూపరింటెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పదవుల భర్తీ...

హైదరాబాద్, జూన్ 10,

కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో పెండింగ్ లిస్టలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మూడు కేబినెట్ బెర్తులు ఫిల్ చేసిన హస్తం పార్టీ.. దాదాపు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ జాబితా రిలీజ్ చేసింది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు అసంతృప్తులపై కూడా అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు.ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి..ఇవాళ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో సమాలోచనలు చేయనున్నారు. ప్రభుత్వ పాలన, పథకాల అమలుతో పాటు పార్టీ పరిస్థితులు, సంస్థగత ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై అధిష్టానంతో చర్చలు జరపనున్నారు..తెలంగాణలో మరో కీలక నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం.. 96 మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ జాబితా రిలీజ్ చేసింది. ఇటీవల టీపీసీసీలో ఐదు కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ.. తాజాగా 27మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. కార్యవర్గంలో ఒక ఎంపీతో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించింది అధిష్ఠానం. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్యకు స్థానం కల్పించింది. జనరల్ సెక్రెటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్నికారెడ్డి, మట్టా రాగమయికు అవకాశం లభించింది.

టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవుల్లో సామాజిక న్యాయానికి, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 27 మంది ఉపాధ్యక్షులలో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లింలకు 3 పదవులు కేటాయించారు. వీటిలో 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు ఇచ్చారు. అలాగే 69 ప్రధాన కార్యదర్శి పదవులలో బీసీలకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ల లిస్ట్‌పై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.ఇక ఇప్పటికే తెలంగాణ కేబినెట్‌లో మూడు బెర్తులను ఫిల్‌చేసిన అధిష్ఠానం వారికి శాఖల కేటాయింపుపై దృష్టిపెట్టింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి..నూతన మంత్రులకు శాఖల కేటాయింపు, ఫోర్ట్‌ఫోలియోల మార్పులు, అసంతృప్తులపై చర్చలు జరిపారు. ప్రస్తుతం సీఎం దగ్గర ఉన్న పలు కీలక శాఖలను ఇతర మంత్రులకు కేటాయించే అంశంపై కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా చర్చించారు రేవంత్‌రెడ్డి. గంటపాటు సాగిన ఈ భేటీలో మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మంత్రుల దగ్గర ఉన్న శాఖలు, 18 నెలలుగా వారి పనితీరుపై చర్చించినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖల సమాచారాన్ని కేసీ వేణుగోపాల్‌కు అందించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి దగ్గర హోం, ఎడ్యుకేషన్, మున్సిపల్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, లా, లేబర్, స్పోర్ట్స్, యువజన శాఖలు ఉన్నాయి. వీటిలో కొత్త వారికి పలు శాఖలు అప్పగించడంతో పాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. అదే ఫైనల్ అయితే డిప్యూటీ సీఎం మొదలు కీలక మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఉండవచ్చని చెబుతున్నారు.నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్‌కు లేబర్, మైనింగ్, స్పోర్ట్స్ శాఖలు ఇవ్వనున్నట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అలాగే వాకిటి శ్రీహరికి లా, యూత్,పశుసంవర్ధక శాఖలు లేదా మత్స్యశాఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అప్పగిస్తారని పార్టీలో జోరుగా ప్రచారం సాగుతోంది. వీటితో పాటు మంత్రి పదవి ఆశించి భంగపడిన వారి వివరాలతో పాటు వారిని శాంతింప జేసే అంశాలపై కూడా కేసీతో సీఎం మాట్లాడినట్లు తెలిసింది. అలాగే రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్‌తో పాటు, కార్పొరేషన్లపై ఫోకస్ పెట్టాలని సీఎంకు సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్‌లో అంతర్గత లొల్లి,బీజేపీ–బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలను ఎండగడుతూ ప్రస్తుతం పార్టీని మరింత బలోపేతం చేయాలని సీఎంకు అధిష్ఠానం నిర్దేశించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# అమల్లోకి పెరిగిన ఆర్టీసీ చార్జీలు

హైదరాబాద్ జూన్ 10

తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఆదాయం పెంపుపై దృష్టిపెట్టింది. ఇటీవలే మద్యంపై రూ.10 చొప్పున పెంచిన ప్రభుత్వం ఫుల్ బాటిల్‌పై రూ.40 వరకు పెంచింది. ఇక తాజాగా ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. ఈ నిర్ణయం సామాన్య ప్రయాణికులు, విద్యార్థులకు ఇబ్బందిగా మారనుంది.2025 జూన్ 9 నాటికి, ఎఊఖీఅ బస్ పాస్ ధరలను సుమారు 20% పెంచింది. ఈ మార్పులు వివిధ రకాల బస్ పాస్‌లపై ప్రభావం చూపాయి:

ఆర్డినరీ బస్ పాస్: రూ.1,150 నుండి రూ.1,400కు పెరిగింది.

మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్: రూ.1,300 నుండి రూ.1,600కు పెరిగింది.

విద్యార్థి బస్ పాస్: ఈ ధరల పెంపు విద్యార్థులకు అదనపు భారంగా మారింది.

ఈ పెంపు సామాన్య ప్రజల రోజువారీ ప్రయాణ ఖర్చులను పెంచి, ముఖ్యంగా తక్కువ ఆదాయ వర్గాలపై ప్రభావం చూపింది.

డీజిల్ సెస్ విధానం

2024లో డీజిల్ ధరల పెరుగుదల కారణంగా, ఆర్టీసీ దూర?ప్రాంత బస్సులపై డీజిల్ సెస్ విధించింది. ఈ సెస్ బస్ రకం, దూరం ఆధారంగా మారుతుంది:

ఎక్స్‌ప్రెస్ బస్సులు: రూ.5 నుంచి రూ.90.

డీలక్స్ బస్సులు: రూ.5 నుండి రూ.125.

సూపర్ లగ్జరీ: రూ.10 నుండి రూ.130.

ఏసీ బస్సులు: రూ.10 నుండి రూ.170.

గ్రేటర్ హైదరాబాద్ పరిమితుల్లోని స్థానిక ప్రయాణికులను ఈ సెస్ నుంచి మినహాయించారు, తద్వారా వారిపై భారం తగ్గించారు.

పండుగ సమయంలో..

2024 దసరా సందర్భంగా, స్పెషల్ బస్సుల ఛార్జీలను 50%



వరకు పెంచారు. ఉదాహరణకు:

హైదరాబాద్?ఖమ్మం డీలక్స్ బస్: రూ.430 నుండి రూ.440కు పెరిగింది.

ఈ పెంపు పండుగ సమయంలో గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు అదనపు ఆర్థిక భారంగా మారింది, దీనిపై సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తమైంది.

కాంట్రాక్ట్ బస్ ఛార్జీల తగ్గింపు

2024 నవంబర్‌లో, ఎఊఖీఅ కాంట్రాక్ట్ (హైర్) బస్సుల ఛార్జీలను తగ్గించింది, ఇది కొంత ఉపశమనం కలిగించింది:

పల్లెవెలుగు: కిలోమీటరుకు రూ.11 తగ్గింపు.

ఎక్స్‌ప్రెస్: రూ.7 తగ్గింపు.

డీలక్స్: రూ.8 తగ్గింపు.

సూపర్ లగ్జరీ: రూ.6 తగ్గింపు.

రాజధాని: రూ.7 తగ్గింపు.

ఈ తగ్గింపు ప్రైవేట్ ఆపరేటర్లతో పోటీపడేందుకు ఆర్టీసీ చేసిన ప్రయత్నంగా భావిస్తున్నారు.

ఛార్జీల పెంపు కారణాలు

ఆర్టీసీ అధికారుల ప్రకారం, ఈ ధరల పెంపు కింది కారణాల వల్ల జరిగింది:

డీజిల్ ధరల పెరుగుదల: ఇంధన ఖర్చులు ఆర్టీసీ నిర్వహణ ఖర్చులను పెంచాయి.

నిర్వహణ ఖర్చులు: బస్సుల నిర్వహణ, ఉద్యోగుల జీతాలు వంటి ఖర్చులు పెరిగాయి.

ప్రయాణికులపై ప్రభావం

ఆర్టీసీ ఆర్థిక నష్టాలను తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ ఛార్జీల పెంపు సామాన్య ప్రయాణికులు, ముఖ్యంగా విద్యార్థులు, రోజువారీ కార్మికులపై తీవ్ర ప్రభావం చూపింది. సామాజిక మాధ్యమాల్లో అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని కోరుతున్నాయి. అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో సెస్ మినహాయింపు, కాంట్రాక్ట్ బస్ ఛార్జీల తగ్గింపు కొంత ఉపశమనం కలిగించాయి.

# సింగిల్ డిజిట్ కు భారత్ పేదరికం

న్యూఢిల్లీ జూన్ 10,

భారత్, పాకిస్థాన్ మధ్య పేదరిక స్థాయిలలో గణనీయమైన వ్యత్యాసం ఉందని తాజాగా ప్రపంచ బ్యాంకు గ్లోబల్ పావర్టీ డేటా స్పష్టం చేసింది. వరల్డ్ బ్యాంకు డేటా రెండు దేశాల ఆర్థిక ప్రగతి, పాలన వ్యవస్థల ప్రభావం,సామాజిక సంక్షేమ విధానాల ఫలితాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో తీవ్రమైన పేదరిక రేటు2011లో 22.5%గా ఉండగా.. అది 2021 నాటికి 10%కి తగ్గింది.అంతేకాదు, 2024 నాటికి ఈ రేటు సింగిల్ డిజిట్‌కు తగ్గిపోవచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ఆహార రాయితీలు వంటి సంక్షేమ పథకాలు ఈ పురోగతికి దోహదం చేశాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, డిజిటల్ లావాదేవీల విస్తరణ కూడా పేదరికం తగ్గుదలకు దోహదం చేశాయని తెలిపింది.జనాభాలో ఎంత శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువ నివసిస్తున్నారో నిర్ధారించడానికి ద్రవ్యోల్బణాన్ని దాని ప్రాథమిక సూచికలలో ఒకటిగా వరల్డ్ బ్యాంకుపరిగణనలోకి తీసుకుంది. తన ప్రపంచ ఆదాయ పరిమితిని ఓ వ్యక్తికి రోజుకు 2.15డాలర్లు నుంచి 3 డాలర్లకు సవరించింది. ప్రపంచ బ్యాంకు పేదరికం, భాగస్వామ్య శ్రేయస్సు నివేదిక ప్రకారం.. 2012- 2022 మధ్య, ప్రతి వ్యక్తి ఆదాయంలో పెరుగుదల సవరణ ఉన్నప్పటికీ, భారతదేశంలో తీవ్ర పేదరికం మొత్తం జనాభాలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గింది.భారత్‌లో 2022-23 నాటికి 75.24 మిలియన్ల మంది ప్రజలు తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారని, ఇది 2011-12లో 344.47 మిలియన్లతో పోల్చితే భారీ తగ్గుదల అని నివేదిక పేర్కొంది. కేవలం 11 ఏళ్లలో పాకిస్థాన్ మొత్తం జనాభా కంటే ఎక్కువ మంది భారతదేశంలో తీవ్ర పేదరికం నుంచి బయటపడటం విశేషం.విచారకరంగా పాకిస్థాన్ విషయానికొస్తే కథ దీనికి విరుద్ధంగా ఉంది. 2017- 2021 మధ్య 5 ఏళ్లలో తీవ్ర పేదరికం 4.9 శాతం నుంచి 16.5 శాతానికి పెరిగింది. పాక్ గృహ ఆదాయం, వ్యయ సర్వే కారణంగా పరిస్థితి చాలా దారుణంగా ఉండొచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు.పాకిస్థాన్‌లో ఆర్థిక సంక్షోభం, పేదరికం మరింత తీవ్రమవుతుండటం గమనార్హం. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్‌లో పేదరిక రేటు 2018లో 34.2%గా ఉండగా.. 2023 నాటికి అది 39.4%కి పెరిగింది. గత ఐదేళ్లుగా పాక్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ద్రవ్యోల్బణం, ఐఎంఎఫ్ రుణాలపై ఆధారపడటం, ఆ దేశ కరెన్సీ విలువ పతనం, పాలనా అస్థిరత ప్రధాన కారణాలు. ముఖ్యంగా నిత్యావసర, ఇంధన ధరల పెరుగుదల, ఉద్యోగ అవకాశాల కొరత దాయాది దేశంలో పేదరికాన్ని తీవ్రతరం చేస్తున్నాయి.ఆయుధ సామాగ్రి వ్యయాలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు నిధుల వినియోగం, సామాజిక పథకాలకు తక్కువ కేటాయింపులు ఇవన్నీ పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయని నివేదిక తెలిపింది.వాస్తవంగా చూస్తే, వేగంగా పేదరికాన్ని తగ్గిస్తోన్న అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తోంది. మరోవైపు, పాకిస్థాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కోల్పోయి, అంతర్గత రాజకీయ అస్థిరత వల్ల సామాజిక రంగాల్లో వెనుకడుగు వేస్తోంది.ప్రస్తుతం పాక్ పేదరికం నుంచి బయటపడాలంటే రాజకీయ స్థిరత్వం,ప్రజాపాలనలో పారదర్శకత, వ్యవస్థాపిత సంక్షేమ విధానాలు, విద్య, ఆరోగ్య రంగాల్లో మరింత పెట్టుబడి అవసరమని ప్రపంచ బ్యాంకు నివేదిక స్పష్టం చేసింది.

# రాణా గుట్టు విప్పేస్తాడా...

ముంబై, జూన్ 10,

2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ రాణా, ఒక కీలక వ్యక్తిగా అంతర్జాతీయ ఉగ్రవాద కేసులలో తన పేరును నమోదు చేసుకున్న వ్యక్తి. 2008 ముంబై దాడులతో సంబంధం ఉన్న ఈ కేసులో రాణా ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడుతున్నాడు. అతను ఇప్పుడు అమెరికాలో అదుపులో ఉన్నాడు. అతని నుంచి రాబోయే సమాచారం ఎన్నో రహస్యాలను వెలికితీసే అవకాశం ఉంది.తహవ్వుర్ హుస్సేన్ రాణా, ఒక కెనడియన్ వ్యాపారవేత్త, ముంబై దాడులకు సంబంధించిన ఆరోపణలలో ప్రధాన వ్యక్తిగా చర్చించబడుతున్నాడు. అతను డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో కలిసి లష్కర్?ఏ?తోయిబాకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాణా తన ఇమ్మిగ్రేషన్ సంస్థ ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సహాయం అందించినట్లు అమెరికా అధికారులు భావిస్తున్నారు. 2008లో జరిగిన ముంబై ఉగ్రదాడులు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ దాడులలో రాణా ఒక ముఖ్యమైన మధ్యవర్తిగా పనిచేసినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి. హెడ్లీతో కలిసి, రాణా దాడులకు సంబంధించిన ప్రణాళికలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను హెడ్లీకి ఆర్థిక మరియు లాజిస్టిక్ సహాయం అందించినట్లు నివేదికలు తెలిపాయి.రాణా 2009లో అమెరికాలో అరెస్టయ్యాడు. అతనిపై ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు నమోదయ్యాయి. అతని విచారణ ప్రక్రియలో అనేక మలుపులు తిరిగాయి. రాణా విచారణలో సహకరిస్తే, అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌ల గురించి కీలక సమాచారం బయటకు రావచ్చు. లష్కర్?ఏ?తోయిబా, ఇతర ఉగ్రవాద సంస్థలతో అతని సంబంధాలు, మరియు వారి ఆర్థిక వనరుల గురించి సమాచారం అందించే అవకాశం ఉంది. . అయితే, రాణా సహకరిస్తాడా లేదా అనేది ఇంకా అనిశ్చితంగా ఉంది.తహవ్వుర్ రాణా కేసు అంతర్జాతీయ ఉగ్రవాద యుద్ధంలో ఒక కీలక అధ్యాయం. అతను బయటపెట్టగల సమాచారం ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించడంలో సహాయపడవచ్చు. రాణా కేసు పురోగతిని ప్రపంచవ్యాప్తంగా భద్రతా నిపుణులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ కేసు భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# పాఠశాల ప్రహరీ కోసం దేశం కార్యకర్త మౌన పోరాటం

మండపేట జూన్ 10,

విద్యార్థుల క్షేమం కోసం మండలంలోని కేశవరంకు చెందిన సామాజిక కార్యకర్త, టీడీపీ కార్యకర్త వల్లూరి శ్రీవాణి గత 53 రోజులుగా మౌన దీక్ష చేపట్టి శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తున్నారు. తన వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కావాలన్నదే ఆమె ప్రధాన లక్ష్యంతో పోరాటానికి దిగారు. ఉదయం స్కూల్ మొదలయ్యే సమయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు, స్కూల్ గేటు వద్ద చాప వేసుకొని ఒంటరిగా కూర్చుని శ్రీవాణి దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నిరసన చుట్టు పక్కల ప్రాంతాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులే కాదు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఆమె దీక్షకు మద్దతు తెలుపుతున్నారు. 60 ఏళ్ల చరిత్ర కలిగిన ఆ పాఠశాలకు ఇప్పటికీ ప్రహరీ లేకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గ్రామానికి అనేక హామీలు ఇచ్చినా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అవన్నీ మరిచిపోయారని ఆరోపించారు. తాను టీడీపీ కార్యకర్తగా చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని తెలిపారు. అమరావతి రైతుల కోసం 200 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పుడు అన్నవరం వరకు పాదయాత్ర చేసిన ఏకైక మహిళ తానేనని చెప్పారు. తాను పార్టీ పరంగా ఉన్నా, గ్రామాభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. 53 రోజులుగా దీక్ష చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే గానీ, అధికారులు గానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం జరిగే వరకు తన పోరాటం ఆగదని శ్రీవాణి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో జీ ప్లస్ 3 అపార్ట్ మెంట్స్

హైదరాబాద్, జూన్ 10,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం గ్రామాల్లోని పేదలు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే కొందరు పనులు మొ?దలుపెట్టగా.. మరికొందరు ఇంటి నిర్మాణానికి రెడీ అవుతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పేదలకు ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. జీ+3 విధానంలో గృహాల నిర్మాణానికి స్థలాల అన్వేషణను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇళ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 16 మురికివాడల్లో గృహనిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికే కొన్ని స్థలాలను గుర్తించారు. వీటిలో ఐఎస్ సదన్ సమీపంలోని సరళాదేవినగర్, దిల్‌సుఖ్‌నగర్‌లోని పిల్లిగుడిసె ప్రాంతాల్లో జీ+3 నిర్మాణాలకు ఎలాంటి సమస్యలు లేవని నిర్ధారించారు. అయితే మిగిలిన 14 ప్రాంతాల్లో మాత్రం వివాదాలు, స్థానికంగా ఇబ్బందులు, కొన్నిచోట్ల కోర్టు కేసులు ఉన్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, గృహనిర్మాణ, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి మరోసారి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ నిబంధనలకు అనుగుణంగా బ్లాకులను నిర్మించడానికి ఈ స్థలాలు సరిపోతాయా అన్నది కూడా ఈ సర్వేలో పరిశీలించనున్నారు.

ఎంత పని చేసింది...ఒక్కో బ్లాక్ నిర్మాణానికి కనీసం 500 గజాల స్థలం అవసరమని గృహనిర్మాణ శాఖ అంచనా వేస్తోంది. ఇందులో రోడ్డు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కోసం 150 గజాల స్థలం కేటాయించాలి. ఒక్కో బ్లాక్‌లో 16 ఇందిరమ్మ ఇళు _ నిర్మించేందుకు వీలు ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 84 వేల ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే గుర్తించిన మురికివాడల్లో పరిమిత స్థలాలు ఉండటంతో, గ్రేటర్ పరిధిలోని మిగిలిన ప్రభుత్వ, మురికివాడల స్థలాలపై కూడా మరో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే తర్వాత ఎన్ని ప్రాంతాల్లో జీ+3 బ్లాక్‌లు నిర్మించనున్నారు, మొత్తం ఎన్ని ఫ్లాట్లు అందుబాటులోకి వస్తాయనే దానిపై గృహనిర్మాణ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.

జిల్లాల్లోని పలు నగరాలు, పట్టణాల్లోనూ మురికివాడల ప్రజలకు జీ+3 విధానంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ తదితర ప్రాంతాల్లోని పేదల బస్తీల్లో ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి త్వరగా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లు, హౌసింగ్ పీడీలను ఉన్నతాధికారులు కోరారు.

## లాయర్ కిడ్నాప్ కేసులో ట్విస్ట్ నారాయణే డబ్బులు ఇవ్వాలని బాధితులు

రంగారెడ్డి జూన్ 10,

వనస్థలిపురంలో సంచలనం రేపిన అడ్వకేట్ నారాయణ కిడ్నాప్ కేసులో ట్విస్ట్ జరిగింది. బాధితురాలు లక్ష్మి అడ్వకేట్ పాలడుగు నారాయణ ఒక మోసగాడని ఆరో?పించారు. దేశ రక్షణ కొరకై జీవితాంతం శ్రమించి ఆర్మీగా రిటైర్ కాగా వచ్చిన డబ్బులు మోసపూరితంగా కాజేసిన ఘనుడని అంటోంది. 2019లో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యాడు. అతనికి వచ్చిన డబ్బుతో పాటు మరికొంత జమ చేసుకొని పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్నాడు. అయితే వనస్థలిపురంలో నివసించే బంధువైన పాలడుగు నారాయణ అనే న్యాయవాది వెంకటేశ్వర్లుకు దూరపు బంధువు. కాగా 2019లో మీకు భూమి ఇప్పిస్తానంటూ నమ్మించి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బు ను 35 లక్షల ను వెంకటేశ్వర్లు నుండి నారాయణ తీసుకున్నాడు. అప్పటినుండి భూమి ఇప్పించకపోగా వీరిని తిప్పసాగాడు .వెంకటేశ్వర్లు, ఆయన భార్య లక్ష్మి ఎన్నో సంవత్సరాలు అడ్వకేట్ నారాయణ చుట్టూ తిరిగిన లాభం లేకపోయింది .అయినా సరే చేసేది లేక గతంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో అడ్వకేట్ నారాయణపై ఫిర్యాదు చేయగా డబ్బుల విషయంలో మేము జోక్యం చేసుకోమంటూ వీరిని పంపించి వేశారని లక్ష్మి తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు కు అప్పులు పెరగడంతో అడ్వకేట్ నారాయణను గట్టిగా నిలదీశారు. ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా ఎందుకు డబ్బులు ఇవ్వట్లేదని అడిగారు. చేసేది లేక మాకు అప్పులు ఎవరైతే ఇచ్చారో వారికి సమాధానం చెప్పు అంటూ అడ్వకేట్ నారాయణ ను కారులో తన ఇంటి నుండి ప్రకాశం జిల్లాలోని ఎర్రగుంటపాలెం కు తీసుకెళ్లారు .అక్కడ వారితో మాట్లాడిన తర్వాత తిరిగి ఇతని వనస్థలిపురం లోని తన ఇంటికి తీసుకువచ్చారు .అప్పటికే అడ్వకేట్ నారాయణ భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పిఎస్ లో కిడ్నాప్ కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు రిటైర్డ్ ఆర్మీ వెంకటేశ్వర్లు, బంధువు సరస్వతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నారు. కాగా మాకు ఇచ్చే డబ్బుని మాకు ఇవ్వమని అడిగితే పోలీసులు మాపై కేసు నమోదు చేశారని గతంలో మేము కంప్లైంట్ ఇస్తే పోలీసులు పట్టించుకోలేదని లక్ష్మి తెలిపారు. మా వద్ద 35 లక్షలు తీసుకొని భూమి ఇప్పిస్తా అని చెప్పి మోసం చేసిన నారాయణపై ఎందుకు కేసు నమోదు చేయడం లేదని మాకు న్యాయం చేసే వారే లేరా అంటూ లక్ష్మి ప్రశ్నిస్తున్నది.

## స్కూల్ బిల్లులు చెల్లించండి

వికారాబాద్ జూన్ 10, పరిగి నియోజకవర్గంలో నిర్మించిన మన ఉరు మన బడి స్కూల్ బిల్లులు చెల్లించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్కి ఆయా స్కూల్ చేర్మన్లు వినతి పత్రం అందజేసారు. మన ఊరు మన బడి స్కూల్ ల నిర్మాణం పూర్తాయి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మాకు బిల్లులు రాలేదని ప్రభుత్వం దయతలచి మా బిల్లులు చ్చెల్లించాలని లేదంటే ఆత్మహత్యే మాకు శరణ్యమని తెలిపారు.ఎ

# రియల్ ఆఫర్లను పట్టించుకోని జనాలు

హైదరాబాద్, జూన్ 10,

తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్దబ్దుగా ఉన్నట్లు కనపడుతుంది. అనేక అధ్యయనాలు ఇవే చెబుతున్నాయి. అనేక కారణాలు రియల్ రంగంలో స్తబ్దతకు కారణాలుగా చెబుతున్నారు. గతంలో ఫ్లాట్లు, ప్లాట్లు క్రయ విక్రయాలు జోరుగా జరిగేవి. కానీ కొన్ని రోజుల నుంచి అవి తగ్గుముఖం పట్టాయని రిజిస్ట్రేషన్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అంటున్నారు. అదే సమయంలో బిల్డర్లు అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నారు. తక్కువ ధరలకే విక్రయిస్తామని చెబుతున్నప్పటికీ కొనుగోలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. మరీ నెల రోజుల నుంచి అంటే మే నెలలో రియల్ రంగం మరింత దిగజారిపోయిందని రియల్ రంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పరిణామాలే... ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో జరుగుతున్న పరిణామాలు అని చెప్పాలి. ఈ ఏడాది జనవరి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన అనుసరిస్తున్న విధానాలు రియల్ రంగంపై ప్రభావం చూపుతున్నాయంటున్నారు. అమెరికాకు వెళ్లి డాలర్లు సంపాదించి తమ తల్లిదండ్రులకు ఇళ్లు కానీ, ఇంటి స్థలాలను కాని కొనుగోలు చేసి పెట్టేవారు. అవి భవిష్యత్ లో తమకు స్థిరాస్థిగా ఉంటుందని ఆశపడేవారు. కానీ గత కొన్ని రోజుల నుంచి డాలర్ డ్రీమ్స్ కరిగిపోతుంది. చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయడం పై నిషేధం విధించిన ట్రంప్ అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని అందుకోవడంతో అక్కడ ఉద్యోగాలకు కూడా భద్రత లేకుండా పోయింది దీంతో రియల్ రంగంపై పెట్టుబడి పెట్టే వారు చాలా వరకూ తగ్గారని చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల అనేక వెంచర్లుభారీగా వెలిశాయి. కమ్యునిటీ అపార్ట్ మెంట్లను ముందుగానే నిర్మించి రెడీ టు ఆక్యుపై అన్న నినాదంతో బిల్డర్లు రియల్ రంగానికి ఊపు తెద్దామని భావించారు. హైడ్రా కూల్చివేతలతో కొంత తగ్గినప్పటికీ అన్ని అనుమతులను న్యాయవాదులతో పరిశీలించిన తర్వాత కొనుగోలు చేసేవారు. కానీ మే నెల నుంచి మాత్రం తక్కువ ధరకు ఇస్తామన్న అపార్ట్ మెంట్ లో ఫ్లాట్లు కొనేవారు లేకుండా పోయారని, చదరపు గజంపై వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు తగ్గించినా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని రియల్ వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగంలో భద్రత లేని కారణంగా హౌసింగ్ పై పెట్టుబడి పెట్టేకన్నా, వేరే ప్రత్యామ్నాయం వైపు చూస్తుండటంతో రియల్ రంగం నేల చూపులు చూస్తుంది.

# సీనియర్లకు భయపడుతున్నారా

హైదరాబాద్, జూన్ 10,

ప్రభుత్వం సమర్థంగా నడవాలంటే వ్యవస్థల్లో సమర్థులైన వారు ఉండాలి. ముఖ్యంగా మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఉండటంతో పాటు వారంతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాల్సి ఉంది. లేకపోతే పాలనపై ప్రభావం పడుతుంది. పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోకపోతే రాజకీయంగానూ విమర్శలు వస్తాయి. ముఖ్యమంత్రిగా పట్టు లేదని.. అందుకే మంత్రి పదవుల్నీ ఇవ్వలేకపోతున్నారని అంటారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురవుతోంది. తెలంగాణ కేబినెట్‌లో మొత్తం పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. వీరిలో పన్నెండు మంది మాత్రం ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏడాదిన్నర కిందట ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరు స్థానాలను ఖాళీగా ఉంచారు. వాటిని చూపించి ఎంపీ ఎన్నికల్లో ఆశావహుల్ని పరుగులు పెట్టించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా పెట్టించారు. కానీ ఫలితం ఎనిమిది సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎఫెక్ట్ తో పాటు.. మంత్రి పదవుల రేసు తీవ్రంగా ఉండటంతో ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ ఊహించనంతగా ఉంది. ఎవరికి ఇచ్చినా మరొకరు తిరుగుబాటు చేస్తారన్న భయంతో మూడు పదవుల్ని ఖాళీగా ఉంచి మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సీఎం ప్రధాన విధి. అ?యతే ఇప్పటి వరకూ హోం, హోంశాఖ వంటి ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. పేరుకు ముఖ్యమంత్రి చూస్తారు కానీ ఆయనకు అంత తీరిక ఉండదు. మంత్రుల్లేని శాఖలన్నమాట. అలాంటి కీలకమైన శాఖలకూ మంత్రులు లేకపోవడం సీఎం విధి నిర్వహణలో సమస్యలు తెచ్చి పెడుతుంది. అందుకే పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం సీఎం వైఫల్యమేనంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నా.. మొత్తం మంత్రి వర్గాన్ని సిద్ధరామయ్య ఏర్పాటు చేసుకున్నారని కొంత మంది గుర్తు చేస్తున్నారు.

మంత్రి పదవుల కోసం పోటీ అనేది సహజంగానే ఉంటుంది. కేబినెట్ మంత్రులపై కసరత్తు జరిగినప్పుడు కేవలం ఒక్కటి మాత్రమే ఖాళీగా ఉంచి ఐదు పదవుల్ని భర్తీ చేయాలనుకున్నారని.. వివాదాస్పదమైన ఒకరిద్దరు మంత్రుల్ని తప్పించి.. కొత్త వారికి చాన్సివ్వాలనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి పరిస్థితులు కనిపించలేదు. తీవ్రంగా మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారికి చాన్స్ దక్కలేదు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మూడు పదవులు దక్కాయి కానీ.. గ్రేటర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఒక్క పదవి కూడా లేదు. ఇలా సమీకరణాలను చూసుకోలేకపోవడం.. పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం రేవంత్ రెడ్డికి సమస్యగా మారింది. ఆయన పాలనపై , పార్టీపై, ప్రభుత్వంప పట్టు సాధించలేదనడానికి నిదర్శనమని అంటున్నారు.

కలిసొచ్చిన సామాజిక వర్గాలు

తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని తెలంగాణ మంత్రి పదవులు వరించాయి. సామాజిక సమీకరణాలు, ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇలా అనే విషయాలు పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా ముగ్గురికి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించింది. తాజాగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సర్పంచ్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే అయి.. తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర మంత్రి అయ్యారు.తెలంగాణలో 119 నియోజకవర్గాలు, ఒక గవర్నర్ నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేతో కలిపి 120 స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర కేబినెట్ లో మొత్తం 18 మందికి చోటు కల్పించవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా కేబినెట్ విస్తరణలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించింది. బీసీల్లో మొత్తం 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా, అత్యధిక జనాభా, ప్రాబల్యం ఉన్న సామాజికవర్గం కావడంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి తెలంగాణ కేబినెట్ బెర్త్

ఆందోళనలకు దిగుతున్న సీనియర్లు

భోధన్ శాసనసభ్యుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉన్నారు. సుదర్శన్ రెడ్డిని మంత్రిని చేయడానికి రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో హస్తిన వెళ్లిపోయారు. గట్టిగా సిఫారసు కూడా చేశారు. అయినప్పటికీ అధిష్టానం రేవంత్ రెడ్డి మాట పట్టించుకోనట్టు తెలుస్తోంది. సుదర్శన్ రెడ్డిని పక్కనపెట్టి.. సామాజిక సమతూకంతో బీసీ, ఎస్సీ లకు మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించి.. దానిని అమలులో పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవంగా ఈ పరిణామం సుదర్శన్ రెడ్డి ఇలాంటి వారికి మింగుడు పడడం లేదని ఆయన వర్గీయులు అంటున్నారు. అందువల్లే మంగళవారం బోధన్ బందుకు వారు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాలి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి అనేక సందర్భాలలో మంత్రి పదవులు ఆశించి భంగపడిన సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారితో చర్చలు జరిపారు. భవిష్యత్తులో జరిగే విస్తరణలో ప్రాధాన్యం కల్పిస్తామని మాట ఇచ్చారు. ఆ సమయంలో వారు మీనాక్షి మాట విన్నప్పటికీ.. ఆ తర్వాత మళ్లీ అలకపాన్పు ఎక్కారు.ఇక మల్ రెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో కీలక వ్యాఖ్యలు చేశారు.. క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టు తగ్గిపోతోందని.. వాస్తవంగా ఏం జరుగుతుందో తెలుసుకునే బాధ్యతను అధిష్టానం చేయలేకపోతుందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఒక రకంగా రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.. అయితే ఆయన వేరే దారి చూసుకుంటారా? లేక మలి దశ విస్తరణలో మంత్రి పదవి దక్కించుకుంటారా అనేది చూడాల్సి ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా అధిష్టానం పై ఆగ్రహంగా ఉన్నారు. మంత్రి పదవి వస్తుందని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నారు. ఢిల్లీ పెద్దలతో కూడా సంప్రదింపులు జరిపారు. శుభవార్త వస్తుంది అనుకుంటున్న తరుణంలో ఊహించని విధంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో అధిష్టానం పై ఆయన ఒక రకమైన అసంతృప్తి భావనతో ఉన్నారు. తనను అధిష్టానం మంత్రి పదవికి పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మంత్రి పదవులు లభించిన వారు మాత్రం ఆనందంగా ఉన్నారు. తమ అనుచరులతో సంబరాలు జరుపుకుంటున్నారు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.. ఇప్పటికే ఓ కీలక నాయకుడు ఢిల్లీ వెళ్ళిపోయారు.

# మరో 20 రోజులు రేషన్

హైదరాబాద్, జూన్ 10,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. హరీశ్ రావు గడువు పెంచడంతో... రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్పయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## స్కూళ్లలో రేషనలైజేషన్ రచ్చ

మెదక్, జూన్ 10,

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకోవాలని, ఇది జూన్ 13వ తేదీ లోపు పూర్తి చేయాలని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులపై ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.బడుల్లో ఏటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ సమయంలో సర్దుబాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోతామని చెబుతున్నారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని, కనీసం జూన్ 30 వరకు వచ్చిన ప్రవేశాల ఆధారంగా సర్దుబాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. మొదటి ప్రాధాన్యం పంచాయతీ పరిధి, తర్వాత స్కూల్ కాంప్లెక్స్, ఆ తర్వాత మండలం, అనంతరం జిల్లా పరిధిలో సర్దుబాటు చేసుకోవచ్చు. వీటితో పాటు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలనే నిబంధనలున్నాయి.పరస్పర బదిలీలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశమివ్వొద్దు. ఈ ప్రక్రియలో గత యూడైస్ వివరాలను ప్రాతిపదికగా తీసుకోనున్నారు. 10 మందిలోపు విద్యార్థులున్న పాఠశాలకు ఒకరు, 60లోపు ఇద్దరు, 90లోపు ముగ్గురు, 120లోపు నలుగురు, 150వరకు ఐదుగురు, 200లోపు విద్యార్థులుంటే ఆరుగురు ఉపాధ్యాయులుండాలని, 200 దాటిన తర్వాత ప్రతి 40మందికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రవేశాలు పెంచేందుకు కసరత్తు...

ఈ ఏడాది బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. తమ కృషితో ప్రవేశాలు చాలవరకు పెరుగుతాయని ఆశాభావంతో ఉన్నారు. పలు గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు బడులకు పంపబోమని తీర్మానాలు సైతం చేయించారు. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం 60 మంది విద్యా ర్థులుంటే ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారు. ఇది ఆచరణలో అసాధ్యమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఒకటి నుంచి ఐదోతరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులను ఇద్దరు ఎలా బోధిస్తారని, విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుందని ఉపాధ్యాయవర్గాలు వాదిస్తున్నాయి. బోధనతో పాటు అనేక రిపోర్టులు, నివేదికలు సిద్ధం చేయాల్సి ఉంటుందని, వాటికే ఒకరు సరిపోతున్నారని చెబుతున్నారు.విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో పదోన్నతులు, బదిలీలు, నూతన డీఎస్సీతో పాటు 2008 అభ్యర్థులను తాత్కాలిక ప్రాతి పదికన తీసుకోవడంతో సర్దుబాటు ఆవశ్యకత అంతగా లేకపోవచ్చనే వాదన ఉంది.

సర్దుబాటు ప్రక్రియ వాయిదా వేయాలి...

సుంకరి కృష్ణ, పీఆర్టీయూ మెదక్ జిల్లాఅధ్యక్షుడు

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వులు జూన్ నెలాఖరు వరకు వాయిదా వేయాలి. వేసవి సెలవుల్లో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాం. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జూన్ 18 వరకు బడిబాటలో నూతన ప్రవేశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నాం. జూన్ చివరి వరకు ఎన్రోల్మెంట్ ఆధారంగా చేసుకుని సర్దుబాటు ప్రక్రియ చేపడితే ఫలితం ఉంటుంది.

సర్దుబాటు చేస్తాం...

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఉపాధ్యాయ సంఘాల నుండి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమం పూర్తవగానే విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేస్తాం. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఈనెలాఖరు వరకు విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేసే అవకాశం ఉంది.

## ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్న పారిశుద్ధ కార్మికులు

తుగ్గలి: జూన్ 10,

మండల కేంద్రమైన తుగ్గలి నందు సర్పంచ్ రవి, సర్పంచ్ గౌరవ సలహాదారులు తుగ్గలి నాగేంద్ర మరియు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించి, గ్రామాలలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ట్రాక్టర్ ద్వారా చెత్తను పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త,పొడి చెత్త టబ్బులను వినియోగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను తమకు మంజూరు చేయాలని పారిశుద్ధ కార్మికులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు అంజనయ్య,బెన్ని తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు అధిక ప్రధాన్యత

హైదరాబాద్ జూన్ 10,

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాచారం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలు బ్యాడ్మింటన్ కోచ్ హర్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా విజేతలకు మెడల్స్ అందించారు.

# ఈత ను పాఠ్యాంశంగా చేర్చాలి: పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్



సూరారం,భారత శక్తి ప్రతినిధి, జూన్ 10:గాంధీభవన్లో ప్రజల సమస్యలపై వినతి పత్రాలు తీసుకుంటున్న సందర్భంలో పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వారిని కలిసి ఈతను పాఠ్యాంశంగా చేర్చాలని ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజుకి, మరియు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లాకి వినతిపత్రం సమర్పించారు. ఈతను పాఠ్యాంశంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పించాలని విద్యాశాఖ తెలియపరచాలని కోరారు. వారు స్పందిస్తూ తప్పనిసరిగా విద్యాశాఖతో మరియు ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్య అంశంలోవచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఇది నిజంగా ముఖ్యమైన సమస్యని ఎంతోమంది విద్యార్థులు ఈత రాక బలి అవుతున్నారని వారు విచారం వ్యక్తపరచడం చేశారు. కావున ఇకనైనా ఈ సమస్యను పరిష్కరిస్తారని నేను ఆశిస్తున్నానని, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు నూతన కమిటీ ఎన్నిక



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 10 (భారత శక్తి): లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు 11 వ చాటర్ నైట్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు అధ్యక్షుడు మెరుగు రమేష్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ రూరల్ ప్రాంతంలో ములుగు లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అవసరార్థులకు బ్లాంకెట్స్ దుప్పట్లు టార్పాలీన్ కవర్స్ అందజేస్తున్నారు, అంగర్ రిలీఫ్ అవగాహన సదస్సులు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ బుక్స్ ఎగ్జామ్, నోట్ బుక్స్ ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నారు 320 ఎఫ్ డిస్టిక్ లో ములుగు క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందువరుసలో ఉంటుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి (ఎలెక్ట్ ) నూతన అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్,కోశాధికారి ఆడిపు రాజు ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గంద్రకోట సుధీర్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ బోయినపల్లి శ్రీధర్ రావు ఇతర కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఇండక్షన్ ఆఫీసర్ ఎం పద్మజా దేవి లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు లో కొత్తగా లైనిజంలోకి వచ్చిన సభ్యుడు రుద్రోజు వంశీకృష్ణ కు లయ నిజం గురించి వివరించి వారిని లయన్స్ క్లబ్ లోకి ఆహ్వానించారు.

నూతన అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ ద్వారా ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అవసరార్థులను ఆదుకుంటామని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 320(ఫ్రెండ్స్) డాక్టర్ ఏ రాజేశ్వరిఎలక్ట్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ పుట్ట హరి కిషన్ రెడ్డి, జి ఎస్ టీ కోఆర్డినేటర్ రేగురి రమణారెడ్డి, రీసన్ చైర్ పర్సన్ పెద్ది రేవతి, జోన్ చైర్ పర్సన్ ఆకుల వనజ పి ఆర్ సి పద్మజాదేవి ములుగు లయన్స్ సానికొమ్ము రవీందర్ రెడ్డి కొండి సాంబశివ ముక్కు సుబ్బారెడ్డి, సుంకరి రవీందర్ సముద్రాల రఘు, డాక్టర్ ఏ అప్పయ్య, ఉదయ్ కిరణ్ హరిచంద్ర రెడ్డి,లక్క నవీన్ రెడ్డి వెల్దండ శ్రీధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇచ్చారని జిల్లా కలెక్టర్ కు బిక్షపతి వినతి



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 10 (భారత శక్తి) : జిల్లా వ్యాప్తంగా అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇవ్వకుండా భూములు ఉన్నవారికి ఇండ్లు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినారని అసలైన నిరుపేదలై ఉండి ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని ముంజాల బిక్షపతి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు ఇచ్చిన ఇండ్లను వెంటనే రద్దు చేయాలని, పారదర్శకంగా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం ఇచ్చి ఒక్కో లబ్ధిదారుని దగ్గర 40 వేల నుంచి 50 వేల వరకు డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు. అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు ఓట్లు వేస్తే అధికారంలోకి రాలేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రజా పాలన అంటూనే ప్రజలకు ద్రోహం చేస్తున్నారు, ప్రజలకు న్యాయం చేయడం లేదు ఇందిరమ్మ ఇండ్లలో కనీసం గ్రామ సభ కూడా నిర్వహించడం లేదు గ్రామసభ తీర్మానం లేకుండానే ఒంటెద్దు పోకడలతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఇందిరమ్మ ఇండ్లు పెట్టుకుంటున్నారు అధికారం మాదే అని మేము చేసిందే వేదం అనుకుంటే ప్రజలు తిరగబడతారు రోడ్ల మీదకి ఎక్కవలసిన పరిస్థితి వస్తుంది ఇప్పటికే చాలా ప్రాంతాలలో ప్రజలు తిరగబడుతున్నారు ప్రజాపాలనంటే ప్రజల నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి ప్రజా వ్యతిరేకం చేయరాదు ప్రజాపాలనంటే ప్రజలదే అంతిమ తీర్పు ఇవేమీ పాటించకుండా పేరుకు మాత్రం ప్రజా పాలన అంటూ ఉద్యమకారుల కుటుంబాలను కూడా కనీసం గుర్తించడం లేదు పక్క ఇంటి స్థలం ఉన్న వారిని బీదవారిని నిరుపేదలను గుడిసెలు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి లేనిచో ప్రజల తిరుగుబాటు తప్పదు ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులచే విచారణ జరిపి అనర్హుల జాబితా తొలగించి అర్హుల జాబితాను తయారు చేయాలని కలెక్టర్ ను కోరారు. మంత్రి సీతక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి అక్రమాలు జరిగాయని మంత్రి కూడా ఒక ఉద్యమ నాయకురాలు కనీస ఉద్యమ నాయకులను ఉద్యమ నాయకుల కుటుంబాలను గుర్తించకపోవడం చాలా బాధాకరమైన విషయమని ముంజాల అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామసభ ప్రకారవే రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ పేర్కొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధన కోసం, ఇష్టం తో చదవాలి

## -తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 10: 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ పురస్కారం కార్యక్రమం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరతోష్ పంకజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాల కోసం చదవాలన్నారు. ఏడు సంవత్సరాలుగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు 9 లక్షల రూపాయలు పంపిణీ చేయడంతో విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల పరాఅపజయాల్లో తల్లిదండ్రులు తోడుండాలన్నారు. కలెక్టర్ ఇంటర్మీడియట్ లో చదువుకున్న విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తనకు పదవ తరగతిలో 566 మార్కులతో రెండో ర్యాంకు వచ్చిందని, ఇంటర్లో ఎంపీసీ తీసుకున్నానని,ఇంటర్మీడియట్ కోసం హైదరాబాద్ హాస్టల్లో ఉండి ఐఐటీ కోసం ప్రిపేర్ అయ్యానని తన డ్రీమ్ ఐఐటీ అని, పదవ తరగతి అనంతరం ఇంటి నుండి వచ్చి హాస్టల్లో ఉన్నప్పుడు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ మిగతా విద్యార్థులను చూసి స్ఫూర్తి పొందానని తెలిపారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎక్కడెక్కడ నుండో వచ్చి చదువుకుంటున్నారు నేను వారితో పోటీ పడగలనా అని సందేహంగా ఉండేది అని అన్నారు. లక్ష్యం కోసం రెండు సంవత్సరాలు కష్టపడి చదివి 983 ర్యాంకుతో ఐఐటీ ఢిల్లీలో తన సీటు వచ్చిందని తెలిపారు. తను ఐఏఎస్ కోసం చదువుతున్నప్పుడు మొదటి ప్రయత్నంలో ఐఏఎస్ రాలేదని,162 ర్యాంకుతో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ వచ్చిందన్నారు. మొదటి ప్రయత్నం అప్పుడు రాలేకపోవడంతో చాలా నిరాశ పొందానని వారం రోజులు బాధపడ్డాను అని మళ్లీ టైం వేస్ట్ చేయకుండా రెండవసారి ప్రయత్నం చేశానన్నారు. రెండో ప్రయత్నంలో కూడా ఐఏఎస్ రాలేదని 213 ర్యాంక్ తో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ వచ్చిందన్నారు. అప్పుడు నిరాశ చెందకుండా ఐఏఎస్ పరీక్ష లోఎలాంటి తప్పులు చేస్తున్నానో తెలుసుకొని చాలా కష్టపడి చదివి 65వ ర్యాంకుతో ఐఏఎస్ సాధించాలని విద్యార్థులకు



తెలిపారు. రాష్ట్ర , దేశ స్థాయిలో సేవలు నిమిత్తం రాసే పరీక్షలకు రెండు మూడు సంవత్సరాల టైం పడుతుందని దాన్ని ఓపిగ్గా ఉండి చదివితేనే లక్ష్యం సాధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎప్పుడు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతికూల నిర్ణయాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతున్నప్పుడు చాలా సమస్యలు వస్తాయని వ్యక్తిగత, కుటుంబ సమస్యలను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. తను, విద్యార్థులను అడిగితే, విద్యార్థులు ఎయిర్ ఫోర్స్ లో, లాయర్లుగా, ఐఏఎస్ , ఐపీఎస్, ఇంకా ఉన్నత లక్ష్యాల గురించి చెప్తారన్నారు. విద్యార్థులు ఇంకా స్ఫూర్తి పొందాలన్నారు.సంగారెడ్డి జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినందుకు సంతోషంగా ఉందని, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 30 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి నెల 70 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని దత్తత తీసుకొని చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈవిద్య సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకు రావాలని ఆ విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. మొదటి బహుమతి 3000, ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు, దాదాపు 450 మంది విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు , ప్రభుత్వ , ప్రయివేట్ ఉపాధ్యాయులు , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇండ్లు కమిటి సభ్యులకేనా...!? పేదలకు ఇవ్వరా...!

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 10 (భారత శక్తి) : ములుగు మండలం మదనపల్లి గ్రామంలో నిజమైన లబ్ధిదారుల కాకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వారికి ఇండ్ల పట్టాలి ఇవ్వడంపై ములుగు ఎంపీడీవో ను కలిసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించి ఇందిరమ్మ కమిటీ సభ్యులకేనా.. పేదలకు ఇవ్వరా అని అన్నారు.

మదనపల్లి గ్రామంలోని లబ్ధిదారులను గుర్తించడం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు విఫలమయ్యారని మాజీ పోరిక విజయ్ రామ్ అన్నారు, గ్రామంలో ఇల్లు కాలిపోయిన, వరదలకు ఇండ్లు కొట్టుకోపోయిన వారిని,గత 40 సంవత్సరాల నుండి అద్దె ఇండ్లలో ఉన్న వాళ్ళని ఇందిరమ్మ కమిటీ మెంబర్లు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని కమిటీ మెంబర్లు ఇచ్చిన లిస్టుని ఫైనల్ కాకుండా అధికార యంత్రాంగం కూడా పరిశీలించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు,ములుగుకి కూతవేటు దూరంలో ఉన్న ప్రస్తుత మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ గారి సొంత గ్రామం మరియు మంత్రివర్యులు సీతక్క గారు చదువుకున్న గ్రామం తన సొంత గ్రామానికి ఆనుకోని ఉన్న గ్రామానికి 14 ఇండ్లను



మంజూరు చేయడం, ఆశ్చర్యంగా ఉందని, గత 15 సంవత్సరాలుగా మదనపల్లి గ్రామానికి కనీసం ఒక్క ఇల్లును కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు. మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ లు స్పందించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి, కనీసం గ్రామానికి 80 ఇండ్లను మంజూరు చేయాలని ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో పొలబోయిన చంటి, భూక్య రాహుల్, చిలపాక ఆనంద్, బలుగూరి కళ్యాణ్, అజ్మీర వినోద్, బంక ప్రభాకర్, బలుగురి విజయ్, పవన్, భూక్య రవి, పోరిక నాగరాజ్, మూడు రాజు, ప్రశాంత్ చిరంజీవి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ చే అవార్డులు అందుకున్న ప్రతిభ స్కూల్ విద్యార్థులు



జిన్నారం,భారత శక్తి, ప్రతినిధి, జూన్ 10 : సంగారెడ్డి జిల్లా జిన్నారంలో గల స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం క్యాష్ అవార్డులు అందుకున్నారు. పటాన్చెరువు నియోజకవర్గం స్థాయి ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు పది పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సమక్షంలో క్యాష్ అవార్డులను అందించి ప్రశంసించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖిత, అక్షయ, లోహిత్ కుమార్, పవన్ కుమార్ ల బృందాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు అందుకున్నారు. పటాన్చెరు నియోజకవర్గస్థాయి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలను పదవ తరగతిలో సాధించిన విద్యార్థులను అభినందిస్తూ క్యాష్ అవార్డులతో ప్రోత్సహించే కార్యక్రమాన్ని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేకంగా నిర్వహించారు.

ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పలువురు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందంటూ ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల కృషి పట్టుదల ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా క్రీడల శాఖాధికారి సర్దార్ సింగ్




ములుగు జిల్లా ప్రతినిధి,జూన్ 10 (భారత శక్తి):రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర క్రీడా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా క్రీడల శాఖాధికారి యం.సర్దార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 నుంచి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని, విద్యార్థినీ విద్యార్థులు www.tgss.telangana.gov.in వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించే ఎంపికలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని, ఐడి acknowledgement ఉన్నవారే ఈ జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

అర్హతలు :ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగు 6%ఇ%10 మీటర్ షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ %&% మెడికల్ టెస్ట్. ఈనెల 15 సాయంత్రం 5 గం,, ల లోపు విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోవాలి,పూర్తి వివరాలకు 7330326241 ను సంప్రదించాలని సూచించారు.

# నోటి క్యాన్సర్ జాగ్రత్త సుమా

నోరు మంచిదైతే ఆరోగ్యమూ మంచిదవుతుంది. శరీర పోషణకు అవసరమైన ఆహారం, పానీయాలు లోపలికి చేరేది దీన్నుంచే. తిన్న ఆహారం లాలాజలంతో కలిసి.. జీర్ణక్రియ ఆరంభమయ్యేదీ ఇక్కడే. ఇంత కీలకమైంది కాబట్టే నోటికి ఏ సమస్య వచ్చినా ఇబ్బందే. చిన్న నంజు పొక్కు పుడితేనే విలవిల్లాడిపోతాం. అలాంటిది క్యాన్సర్ పుండు పడితే? శరీరం మొత్తం అతలాకుతలమవుతుంది. మంచి విషయం ఏంటంటే- దీన్ని చాలావరకూ నివారించుకునే వీలుండటం. తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం కావటం. అయినా మనదగ్గర రోజురోజుకీ నోటి క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళనకరం. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 4 లక్షల మంది కొత్తగా దీని బారినపడుతుండగా వీరిలో పావు వంతు మంది మనదేశానికి చెందినవారే! వీరిలోనూ 60–70% మందిలో బాగా ముదిరిన తర్వాతే జబ్బు బయటపడుతుండటం గమనార్హం. నోటి క్యాన్సర్ మీద అవగాహన లేకపోవటం, భయం వంటివన్నీ ఇందుకు దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ నోటి క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా సమగ్ర కథనం మీకోసం.



నోటి క్యాన్సర్ పెద్ద సమస్య. ఇది పెదవుల దగ్గరి నుంచి నాలుక, నాలుక కింది భాగం, చిగుళ్లు, దంతాలు, లోపలి బుగ్గలు, అంగిలి, నాలుక వెనకాల గొంతు వరకూ ఎక్కడైనా రావొచ్చు. మిగతా దేశాలతో పోలిస్తే భారత ఉపఖండంలో నోటి క్యాన్సర్లు చాలా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా వీటితో బాధపడుతున్నవారిలో సగం మంది ఇక్కడి వారే కావటం గమనార్హం. దీనికి చాలావరకూ కొన్ని ప్రత్యేకమైన దురలవాట్లే కారణం. మనదేశంలో కనిపించే క్యాన్సర్లలో 25–35% వరకూ నోటి క్యాన్సర్లే. ఇవి ఆడవారిలో కన్నా మగవారిలో ఇంకాస్త ఎక్కువ. సాధారణంగా నోటి క్యాన్సర్ పుండుగానే మొదలవుతుంది. అయితే మనదగ్గర నోట్లో పుండ్లను పెద్దగా పట్టించుకోరు. అదే తగ్గిపోతుందిలే అని నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో చాలామందిలో ముదిరిన తర్వాతే బయటపడుతోంది. నిజానికి తొలిదశలో గుర్తిస్తే చికిత్స తేలిక. ఫలితమూ బాగుంటుంది. దాదాపు 70–90% మందికి పూర్తిగా నయమవుతుంది. అదే ముదిరిన దశలోనైతే సంక్లిష్ట చికిత్స అవసరమవుతుంది. ఫలితమూ అంతంతే. ఈ దశలో కేవలం 30–35% మందిలోనే నయమవుతుంది. అంటే బోలెడంత ఖర్చు పెట్టి చికిత్సలు చేసినా చాలామందిని కాపాడుకోలేకపోతున్నామనే అర్థం. కాబట్టి నోటి క్యాన్సర్‌ను ముందే గుర్తించటం కీలకం. దీని ముప్పు కారకాలు, చికిత్స పద్ధతులు, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.

పునర్నిర్మాణమూ ముఖ్యమే

మాట్లాడటానికి, తినటానికి, ముఖం అందంగా కనిపించటానికి నోరే కీలకం. కాబట్టి క్యాన్సర్ బాధితులకు శస్త్రచికిత్సతో తొలగించిన భాగాలను తిరిగి నిర్మించకపోతే జీవితం హాయిగా సాగదు. సమాజంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు. అందువల్ల పుండు మరీ పెద్దగా ఉండి, ఆయా భాగాలను ఎక్కువగా తొలగించినవారికి వాటిని తిరిగి నిర్మించి, అతికించటం చాలా ముఖ్యం. ఉదాహరణకు- నాలుకను సగం, అంతకన్నా ఎక్కువగా తొలగిస్తే శరీరంలోని ఇతర భాగాల నుంచి చర్మం, మాంసం, కొవ్వుతో పాటు కండరాన్ని తీసుకొచ్చి నాలుక రూపంలోకి మార్చి.. అతికిస్తారు. అలాగే దవడ ఎముక, బుగ్గల వంటి భాగాలనూ పునర్నిర్మిస్తారు. కొత్త శిక్షణా ఇస్తారు. కొన్ని వ్యాయామాలతో నాలుకను ఎలా కదిలించాలో, ఎలా మింగాలో నేర్పిస్తారు. అప్పటికే ఉన్న నాలుక కొత్తగా అమర్చిన నాలుక కదలికలకు తోడ్పడుతుంది. దీనికి రుచి తెలియక పోవచ్చు గానీ మింగటం, మాట్లాడటం వంటివి సులభ మవుతాయి. ముఖమూ అందంగా కని పిస్తుంది.

చికిత్స- దశలను బట్టి

ఒకటి, రెండు దశల్లో.. నోరు బాగా తెరచుకుంటూ ఉంటే చాలావరకూ శస్త్రచికిత్సతోనే నయం చేయొచ్చు. క్యాన్సర్ బయటకు కనిపించకుండా చుట్టుపక్కల కొంత వరకూ విస్తరించి ఉంటుంది. అందువల్ల పుండు పడ్డ చోటుతో పాటు ఆ భాగాన్ని కూడా అదనంగా కత్తిరిస్తారు. స్కాన్ పరీక్షల్లో కనిపించకపోయినా 20–25% మందిలో క్యాన్సర్ లింఫ్ గ్రంథులకూ విస్తరించే ప్రమాదముంది. కాబట్టి వీటిని కూడా తొలగించి, పరీక్షకు పంపిస్తారు. దీంతో గ్రంథుల్లో క్యాన్సర్ కణాలున్నాయో లేదో తెలుస్తుంది. కొన్నిసార్లు శస్త్రచికిత్స చేసేటప్పుడే కత్తిరించిన భాగాన్ని ఫ్రీజ్ చేసి, పరీక్షించాల్సి ఉంటుంది. దీన్ని తక్షణ బయాప్సీ అనుకోవచ్చు. క్యాన్సర్ కణాలున్నట్టయితే ఇందులో బయట పడుతుంది. క్యాన్సర్ ఉన్నట్టయితే ఇంకొంత ఎక్కువ భాగాన్ని కత్తిరించాల్సి వస్తుంది. కీలకమైన భాగాల్లో క్యాన్సర్ ఉన్నప్పుడు ఇది బాగా ఉపయోగపడుతుంది. ఉదాహరణకు- దవడ ఎముక తీయాలా? వద్దా? అనే సందిగ్ధంలో పడ్డప్పుడు సరైన నిర్ణయం తీసుకోవటానికి తోడ్పడుతుంది. మూడో దశలో శస్త్రచికిత్సతో పాటు రేడియేషన్ అవసరమవుతుంది. నాలుగో దశలో సర్జరీ, రేడియేషన్‌తో పాటు కొందరికి కీమో కూడా చేయాల్సి ఉంటుంది.

నిర్ధరణ ఎలా?

ముందుగా టార్చిలైటు వేసి నోటిని నిశితంగా పరిశీలిస్తారు. గ్లవుజు ధరించిన వేళ్లతో నోటి లోపల తడిమి చూస్తారు. క్యాన్సర్ కావొచ్చని అనుమానిస్తే అక్కడి నుంచి చిన్న ముక్కను కత్తిరించి, పరీక్షిస్తారు (బయాప్సీ). దీని ఫలితాలు రావటానికి రెండు, మూడు రోజులు పడుతుంది. ఇందులో క్యాన్సర్ ఉందో, లేదో నిర్ధరణ అవుతుంది. పుండు తీరును బట్టి దశలను నిర్ణయిస్తారు. పుండు 2 సెం.మీ. కన్నా చిన్నగా ఉంటే తొలి దశగా.. 2 నుంచి 4 సెం.మీ. ఉంటే రెండో దశగా భావిస్తారు. పుండు అక్కడే ఉందా? లోపలికి ఎంతవరకు విస్తరించింది? మెడ వద్ద లింఫ్ గ్రంథులకు పాకిందా? అనే వాటిని బట్టి మూడు, నాలుగు దశలను నిర్ణయిస్తారు. పుండు 4 సెం.మీ. కన్నా పెద్దగా ఉండటం, క్యాన్సర్ మెడలోని ఒక లింఫ్ గ్రంథికి పాకితే మూడో దశగా భావిస్తారు. దవడ ఎముక క్షీణించటం, పై చర్మం వరకూ పుండు విస్తరించటం, నోరు తెరవటానికి తోడ్పడే కండరాలు బిగుసుకుపోవటం వంటి వాటిని బట్టి నాలుగో దశగా నిర్ణయిస్తారు. పుండు తీవ్రమైతే బుగ్గ మీద రంధ్రమూ పడొచ్చు. దురదృష్టవశాత్తూ మనదగ్గర చాలామంది ఇలాంటి దశలోనే వస్తుంటారు. తొలి రెండు దశల క్యాన్సర్లలో అవసరాన్ని బట్టి సీటీ, ఎంఆర్ఐ స్కాన్ వంటి పరీక్షలు చేస్తారు. మూడు, నాలుగు దశలకైతే ఇవి తప్పనిసరి. వీటితో క్యాన్సర్ తీవ్రత, ఎక్కడెక్కిడికి పాకిందనే వివరాలు తెలుస్తాయి.

ముప్పు కారకాలు ఇవీ..

పొగాకు వాడకం: అతి ముఖ్యమైన కారణం ఇదే. మనదగ్గర సిగరెట్లు, చుట్టలు, బీడీల వంటివి కాల్చటమే కాకుండా పొగాకు, పొగాకు కట్టెలు, జర్దా, గుట్కాలనూ నమలుతుంటారు. ఇలాంటి అలవాటు భారత ఉపఖండంలోనే చూస్తుంటాం. పొగాకులో వందలాది క్యాన్సర్ కారకాలుంటాయి. జర్దా, గుట్కాల వంటి వాటిల్లో కలిపే రసాయనాలూ క్యాన్సర్ ముప్పును పెంచుతాయి. గత 20 ఏళ్లలో నోటి క్యాన్సర్లు పెరగటానికి ఇదీ ఒక కారణమే.

వక్కలు నమలటం: ఇదీ ప్రమాదమే. వక్కల్లో ఉండే పలు రసాయనాలు క్యాన్సర్ ముప్పును తెచ్చిపెడతాయి. మరోవైపు వీటిని అదేపనిగా నమలటం వల్ల నోట్లో అతి సూక్ష్మంగా పగుళ్లు ఏర్పడతాయి. ఇవి నయమయ్యే క్రమంలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలవుతుంది. ఇది నిరంతరం ఇలాగే కొనసాగుతూ వస్తుంటే క్యాన్సర్ వచ్చే అవకాశముంది. వక్కలతో మరో ప్రమాదం నోట్లోని జిగురు పొరలు గట్టిపడటం (సబ్ మ్యూకోజల్ ఫైబ్రోసిస్). దీంతో నోరు సరిగా తెరచుకోదు. దీన్ని క్యాన్సర్‌కు ముందస్తు దశగానూ చెప్పుకోవచ్చు.

మద్యం: ఇది మామూలుగానే నోట్లో చికాకును కలిగిస్తుంది. మరోవైపు శరీరంలోకి వెళ్లిన తర్వాత మద్యం ఎసిటాల్‌డిహైడ్‌గానూ మారుతుంది. ఇది బలమైన క్యాన్సర్ కారకం. మద్యానికి పొగ అలవాటూ తోడైతే ప్రమాదం రెట్టింపవుతుంది.

క్యాన్సర్ ముందు జబ్బులు: నోట్లో తెల్లటి, ఎర్రటి మచ్చలుగా కనిపించే లూకోప్లేకియా, ఎరిత్రోప్లేకియా, లైకన్ ప్లానస్.. అలాగే నోటి కణజాలం గట్టిపడటం (ఓరల్ సబ్ మ్యూకోజల్ ఫైబ్రోసిస్) వంటివి కొందరిలో క్యాన్సర్‌గా మారే అవకాశముంది.

పంటి గాయాలు: కృత్రిమ దంతాలు, కట్టుడు పళ్లు స్థిరంగా లేకపోతే తరచూ బుగ్గలకు తాకొచ్చు. పళ్ల మధ్య చర్మం పడి, పుండు ఏర్పడొచ్చు. పళ్లు మరీ వాడిగా ఉన్నవారిలోనూ తరచూ పుండ్లు పడుతుంటాయి. ఇవి మానకుండా పెద్దగా అయ్యి, క్యాన్సర్‌గా మారొచ్చు. ఎలాంటి దురలవాట్లూ లేని వారిలోనూ.. ముఖ్యంగా మహిళల్లో నోటి క్యాన్సర్ రావటానికి ఇదొక ముఖ్య కారణం.

నోటి శుభ్రత లోపించటం: నోరు పరిశుభ్రంగా లేకపోయినా ప్రమాదమే. ఇది దీర్ఘకాలంగా నోట్లో వాపు ప్రక్రియకు (ఇన్‌ఫ్లమేషన్) దారితీయొచ్చు. ఇలా క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేయొచ్చు.

హెచ్‌పీవీ: హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కే కాదు.. నోటి క్యాన్సర్‌కూ కారణమే. సుమారు 18–20% నోటి క్యాన్సర్లు దీని మూలంగానే వస్తున్నాయి. ఇటీవల ఎలాంటి దురలవాట్లు లేని 18–25 ఏళ్ల యువతుల్లోనూ నోటి క్యాన్సర్ కనిపిస్తుండటానికి ఇదొక కారణం కావొచ్చని భావిస్తున్నారు.

పర్యావరణ కాలుష్యం: మన శరీరంలో క్యాన్సర్‌ను అడ్డుకునే, క్యాన్సర్‌ను ప్రోత్సహించే జన్యువులు రెండూ ఉంటాయి. ఏదైనా భాగంలో ప్రోత్సహించే జన్యువులు ఉత్తేజితమైతే క్యాన్సర్ వచ్చే అవకాశముంది. ఇలాంటి ప్రక్రియ ఎక్కడ, ఎందుకు జరుగుతుందనేది కచ్చితంగా తెలియదు, కానీ రకరకాల కాలుష్య కారకాలు దీనికి దోహదం చేస్తుండొచ్చని అనుమానిస్తున్నారు. కలుషిత గాలి, నీరు ద్వారా శరీరంలోకి వెళ్లే రసాయనాలు జన్యువుల పనితీరును దెబ్బతీసే ప్రమాదముంది. ప్లాస్టిక్ వినియోగం పెరగటమూ ముప్పును తెచ్చిపెడుతోంది.

వయసు: వయసు మీద పడుతున్నకొద్దీ క్యాన్సర్‌ను అడ్డుకునే కణాల పనితీరు మందగిస్తుంటుంది. అందుకే వృద్ధాప్యంతోనూ క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది.

పోషణలేమి: రక్తహీనత, విటమిన్ బి12 లోపం, విటమిన్ డి లోపం గలవారికీ కొంతవరకూ క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుంది. జన్యువులు ఎప్పుడైనా దెబ్బతింటే అవి తిరిగి కుదురుకునే ప్రయత్నం చేస్తాయి. విటమిన్లు, ఖనిజాల లోపం గలవారిలో ఈ స్వభావం తగ్గుతుంది. దీంతో క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా పెదవులు, స్వరపేటిక వెనకాల భాగంలో క్యాన్సర్లు వచ్చే అవకాశముంది.

రోగనిరోధకశక్తి క్షీణించటం: రోగనిరోధక వ్యవస్థ మందగించినవారికి, రోగనిరోధకశక్తిని అణచిపెట్టే మందులు వేసుకునేవారికి కూడా నోటి క్యాన్సర్ వచ్చే అవకాశముంది.

లక్షణాలేంటి?

పుండు: చాలావరకూ నోటి క్యాన్సర్ పుండుగానే మొదలవుతుంది. కణితి రూపంలో ఏర్పడటం చాలా అరుదు. పెదవులు, నాలుక, అంగిలి, నాలుక కింద, బుగ్గల్లో ఎక్కడైనా పుండు ఏర్పడొచ్చు. సాధారణంగా నోట్లో పుండ్లు రెండు, మూడు వారాల్లో నయమవుతాయి. కనీసం మానే స్థితికైనా చేరుకుంటాయి. కానీ క్యాన్సర్ పుండు మానదు. అందువల్ల మూడు వారాలు దాటినా పుండు మానకపోయినా, మానుతున్న లక్షణాలు కనిపించకపోయినా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

నొప్పి లేకపోవటం: పుండు అనగానే నొప్పి గుర్తుకొస్తుంది. అయితే క్యాన్సర్ ఏర్పడుతున్నప్పుడు దగ్గర్లోని నాడులు క్షీణిస్తాయి కాబట్టి తొలిదశలో నొప్పి తెలియదు. కానీ క్యాన్సర్ ముదురు తున్నకొద్దీ నొప్పి మొదలవుతుంది. మొదట్లో ఆహారాన్ని నములుతున్నప్పుడు, మింగుతున్నప్పుడు నొప్పి పుట్టొచ్చు. తీవ్రమవుతున్నకొద్దీ ఆహారం తినటమూ కష్టమవుతుంది.

లాలాజలం ఊరటం: పుండు మూలంగానో, నొప్పి మూలంగానో సరిగా మింగలేక పోవటం వల్ల లాలాజలం ఊరొచ్చు.

నోరు సరిగా తెరచుకోకపోవటం: క్యాన్సర్ తీవ్రమైతే నోటి కండరాలూ క్షీణిస్తాయి. దీంతో నోరు తెరవటం కష్టమవుతుంది. పెద్దగా నోరు తెరవలేకపోతున్నారంటే క్యాన్సర్ ముదిరిందనే అర్థం.

మొద్దుబారటం: నోట్లో నాడులు దెబ్బతింటే నాలుక, దవడ వంటి భాగాల్లో స్పర్శ తగ్గొచ్చు. ఫలితంగా మొద్దుబారినట్టు అనిపించొచ్చు. రుచి తెలియకపోవచ్చు. నాలుకకు ఒకవైపు నాడులు దెబ్బతింటే కదలికలూ అస్తవ్యస్తం కావొచ్చు.

చెవి నొప్పి, దిబ్బడ: గొంతు వెనకాల, పైభాగంలో క్యాన్సర్ తలెత్తితే చెవి దిబ్బడ, నొప్పి కలుగుతుంది. సమస్య తీవ్రమైతే శ్వాసకూ ఇబ్బంది కలగొచ్చు. నోట్లోనూ నాలుక వెనకాల మరీ పెద్దగా పుండు పడితే చెవిలో నొప్పి రావొచ్చు.

బరువు తగ్గటం: తీవ్రమైన దశలో తినటం కష్టం కావటం, మెత్తటి పదార్థాలు ఎక్కువగా తినటం వల్ల బరువు తగ్గొచ్చు.

దుర్వాసన: క్యాన్సర్ పుండు మరో లక్షణం ఎనరోబిక్ ఇన్‌ఫెక్షన్. దీంతో రకరకాల రసాయనాలు పుట్టుకొస్తాయి. దీంతో ముదిరిన దశలో నోటి దుర్వాసన రావొచ్చు. రక్తం సరఫరా కాకపోవటం వల్ల కొంత క్యాన్సర్ కణజాలం చచ్చుబడుతుంది. దీంతోనూ నోటి నుంచి చెడు వాసన రావొచ్చు.

దంతం కదలటం: ఇదో ప్రత్యేక లక్షణం. చిగుళ్ల భాగంలో క్యాన్సర్ ఉన్నట్టయితే పన్ను వదులై, కదిలిపోవచ్చు. అందువల్ల అకారణంగా.. అంటే దెబ్బలేవీ తగలకపోయినా దంతం దానంతటదే కదులుతుంటే నిర్లక్ష్యం చేయొద్దు.

నివారణ ఉత్తమం

మనదేశంలో వచ్చే నోటి క్యాన్సర్లలో 85–90% దురలవాట్లతో ముడిపడినవే. వీటిల్లో ముఖ్యమైనవి పొగాకు, మద్యం అలవాట్లు. కాబట్టి వీటి జోలికి వెళ్లకుండా చూసుకోవటం ముఖ్యం. ఇందుకు ఎవరికివారు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవటంతో పాటు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటూ అవసరం. పొగ తాగటం, పొగాకు నమలటం చాలావరకూ 14–20 ఏళ్ల వయసులోనే అలవడతాయి. ఉత్సుకతతో రుచి చూడటంతో మొదలై.. క్రమంగా అలవాటుగా మారుతుంది. పొగాకులోని నికొటిన్ దాన్ని వదలనీయకుండా చేసి, వ్యసనంగా మార్చేస్తుంది. కాబట్టి బడుల్లోనే పొగాకు అనర్థాల మీద బోధించటం మంచిది. పిల్లల మీద ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఎక్కువ. చిన్న వయసులోనే అవగాహన కలిగితే పిల్లలను పొగాకు జోలికి వెళ్లకుండా కాపాడుకోవచ్చు. అలాగే పాఠశాలలకు చుట్టుపక్కల 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదనే నిబంధన కచ్చితంగా అమలయ్యేలా చూడాలి. స్వచ్ఛంద సంస్థలూ పొగాకు అనర్థాల మీద మరింత ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డాక్టర్లు కూడా రోగులు ఏ కారణంతో వచ్చినా ఒకసారి దురలవాట్లు ఏవైనా ఉన్నాయా అనీ అడగాలి. పొగాకు, మద్యం అలవాట్లుంటే నోట్లో టార్చిలైటు వేసి, పరీక్షించాలి. దీంతో క్యాన్సర్ ముందస్తు సమస్యలు, లక్షణాలుంటే తేలికగా గుర్తించొచ్చు.

ముందస్తు పరీక్షలు (స్క్రీనింగ్): సమాజంలో దురలవాట్లు గలవారికి తరచూ ముందస్తు పరీక్షలు చేయటం వల్ల నోటి క్యాన్సర్‌తో సంభవించే మరణాలు 30% వరకూ తగ్గుతున్నట్టు కేరళలో నిర్వహించిన ఒక భారీ అధ్యయనంలో వెల్లడైంది. అంతేకాదు.. చాలామందిలో తొలిదశలోనే జబ్బును గుర్తించటమూ సాధ్యమైంది. కాబట్టి ముందస్తు నోటి పరీక్షలు చాలా ముఖ్యం.

పోషకాహారం: తాజా కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగా తినాలి. డబ్బాల్లో నిల్వచేసే పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

కంటి నిండా నిద్రపోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో ఆరోగ్యం, పుండ్లు నయమయ్యే సామర్థ్యం ఇనుమడిస్తాయి. ఇవి క్యాన్సర్ నివారణకు తోడ్పడతాయి. ఒకవేళ క్యాన్సర్ వచ్చినా త్వరగా నయమయ్యే అవకాశముంటుంది.

మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

లూకోప్లేకియా, లైకన్ ప్లానస్ వంటి క్యాన్సర్ ముందస్తు సమస్యలు గలవారు మూడు, నాలుగు నెలలకోసారి తప్పనిసరిగా నోటి పరీక్ష చేయించుకోవాలి.

# మొటిమ బాధ తగ్గాలంటే..

%యుక్తవయసులో మొటిమలు సర్వ సాధారణ సమస్య. దీనికి మూలం హార్మోన్ల మార్పులు. సాధారణంగా మొటిమలు ముఖం మీదే కనిపించినప్పటికీ కొన్నిసార్లు వీపు, ఛాతీ, భుజాల మీదా రావొచ్చు. కొన్ని జాగ్రత్తలతో వీటి బాధను తగ్గించుకోవచ్చు.

ముఖం శుభ్రంగా: రోజుకు రెండు సార్లు ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. దీంతో చర్మం జిడ్డు తగ్గుతుంది. మృతకణాలు వదిలిపోతాయి. అలాగని ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటే మేలు కన్నా కీడే ఎక్కువ. కఠినమైన సబ్బులు చర్మాన్ని చికాకు పరుస్తాయి. కాబట్టి మృదువైన సబ్బులనే వాడుకోవాలి. తువ్వాలుతో గట్టిగా రుద్దటం వంటివి చేయొద్దు. మెత్తటి తువ్వాలును ముఖానికి అద్దుతూ సున్నితంగా తుడుచుకోవాలి.

గిల్లొద్దు: తరచూ చేతులను ముఖానికి తాకిస్తుంటే బ్యాక్టీరియా వ్యాపించే అవకాశముంది. అప్పటికే ఉబ్బి ఉన్న చర్మం మరింత చికాకుకు గురవుతుంది. అలాగే



మొటిమలను గిల్లటం, గోకటం, నొక్కటం వంటివేవీ చేయొద్దు. దీంతో బ్యాక్టీరియా మరింత లోపలికి వెళ్లి ఇన్‌ఫెక్షన్‌కు దారితీయొచ్చు.

మలాములు: మొటిమలు తగ్గటానికి మందుల దుకాణాల్లో దొరికే లేపనాలు వాడుకోవచ్చు. వీటిల్లో చాలావరకూ బెంజైల్ పెరాక్సైడ్, శాలిసైలిక్ యాసిడ్, గ్లైకాలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటివి ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. అయితే వీటిని ముందు కొద్ది మోతాదులోనే వాడుకోవాలి. ఫలితాలను బట్టి ఎంత వాడుకోవాలో నిర్ణయించుకోవాలి.

మేకప్‌తో జాగ్రత్త: మొటిమలు ఉద్ధృతంగా ఉన్నప్పుడు ఫౌండేషన్, పౌడర్ అద్దుకోవద్దు. ఒకవేళ మేకప్ వేసుకుంటే రాత్రిపూట పూర్తిగా తుడిచేసుకోవాలి. వీలుంటే నూనె లేని సౌందర్య సాధనాలు వాడుకోవాలి. మొటిమలకు కారణం కానివి ఎంచుకోవాలి.

షాంపూతో తలస్నానం: తల మీది నూనె నుదురుకు తాకి, మొటిమలు వచ్చే అవకాశముంది. అప్పటికే ఉన్న మొటిమలు మరింత ఎక్కువ కావొచ్చు కూడా. కాబట్టి మృదువైన షాంపూతో శుభ్రంగా తలస్నానం చేయాలి. తలకు నూనె రాసుకోవద్దు. ఇది ముఖం మీదికి వ్యాపించి, చర్మ రంధ్రాలను మూసేయొచ్చు. పొడవైన జుట్టున్నట్టయితే ముఖం మీదికి రాకుండా చూసుకోవాలి.

ఎండ తగలనీయొద్దు: ఎండలోని అతి నీలలోహిత కిరణాలు చర్మంలో వాపు ప్రక్రియను, ఎరుపును ప్రేరేపిస్తాయి. మొటిమలు తగ్గటానికి వాడే కొన్ని మందులు ఎండకు అతిగా స్పందించే అవకాశమూ ఉంది. కాబట్టి వీలైనంతవరకూ ముఖానికి ఎండ తగలకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య మరింత జాగ్రత్త అవసరం.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published at D.No. 42-4-61/A2,Bhavani Residency,FFB,2nd Lane , Ramarajuvari veedi, Ramakrishnapuram, Vijayawada - 520011, Andhra Pradesh,Printed at Sri Muktheswara Publications, D.No. 29-23-11, Thadepalli Vari Veedi, Surya Rao Peta, Vijayawada - 520002, Andhra Pradesh. Fax: 040-24054446, Cell:9440265569
Email: bharathasakti@gmail.com, RNI APTEL/2010/36743, Editor: Kesaram Penta Reddy